అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు

సోమవారం 09.01.2023









రవాణా రంగాన్ని నీరుగార్చే ఎంవీ ఆక్ట్ చట్టాన్ని సవరించాలి

- ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వీరయ్య, పుప్పాల శ్రీకాంత్
- సంఘర్ష్ యాత్రకు ఘన స్వాగతం

నవతెలంగాణ-జనగామ

రవాణారంగాన్ని నీరుగార్చే ఎంవీ ఆక్ట్ చట్టాన్ని సవరించాలని రవాణా రంగ జీపు జాత రథసారథులు, ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వీరయ్య, పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐఆర్టి డబ్ల్యూఎఫ్- సీఐటీయూ) రాష్ట్ర జీపు జాతా జనగామ జిల్లాకు ఆదివారం చేరుకుంది. ఈ సందర్భంగా కళ్ళెం రోడ్డు కమాన్ నుండి వందలాది వాహనాలతో ర్యాలీగా వెళ్లి మంగళ హారతులు ఇచ్చి యాత్ర నాయకత్వానికి ఘన స్వాగతం పలికి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు చేరుకుంది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు సాధనక, ఆర్టీసీ పరిరక్షణకు రవాణా రంగ కార్మికుల సంఘర్ష్ యాత్ర సాగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోవడంతో స్వయం ఉపాధి కోసం రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆర్థికంగా వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధిలో కీలకమైన రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఆలోచించే స్థితిలో లేవన్నారు. స్వయం ఉపాధి కోసం బ్యాంకులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల నుండి అప్పులు తెచ్చి వాహనాలు కొనుగోలు చేసి కుటుంబాలను పోషించుకుంటూ ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికులందరికీ పిఎఫ్,ఈఎస్ఐ, పని భద్రత ,సరియైన పని గంటలు కల్పించానలి డిమాండ్ చేశారు. పెట్రోలు,డీజిలు,గ్యాస్ ధరల పెరుగుదల ప్రభావం అధికంగా రవాణారంగ కార్మికులపై పడిందన్నారు. కరోనా విపత్కరకాలంలో రవాణా రంగ కార్మికులను ఆదుకోవడం కోసం ప్రభుత్వాలు ఆలోచించింది ఏమీలేదన్నారు. 2021 జూన్ 30వ తేదీన జీవో 25 ద్వారా కనీస వేతనాన్ని రు.18,019/- రూపాయలుగాను, హైస్కిల్డ్ వర్కర్ కు రు.39,837/- రూపాయలుగాను నిర్ణయించారని తెలిపారు.ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడి మూలంగా ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని గెజిట్ లో పెట్టి కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంవీ యాక్ట్ 2019 రాకముందే 2015 అక్టోబర్లో జీవోను 26న విడుదల చేసి 12 పాయింట్ల పద్ధతిని అమలు చేసి వేల సంఖ్యలో లైసెన్సులు రద్దు చేశారన్నారు. డ్రైవర్ కుటుంబాలను స్పెషల్ డ్రైవ్ పేరుతో అధిక పెనాల్టీలు నిర్ణయించడం సరైంది కాదన్నారు. కొత్త జీవోలను తీసుకొస్తూ చిన్న కారణాలకు వేల రూపాయల జరిమానాలు విధిస్తున్నారని అన్నారు. రవాణారంగ కార్మికులందరూ సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా రవాణారంగ కార్మికులున్నారని, వారందరికీ రవాణాశాఖ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకుని గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలని, సుదూర ప్రాంతాలకు సరుకులు రవాణా చేసే రవాణారంగ కార్మికుల విశ్రాంతి కోసం జాతీయ రహదారుల పక్కన విశ్రాంతి భవనాలు నిర్మించాలని, నగరాలు,పట్టణాల్లో ఆటో అడ్డా ప్రాంతాల్లోనూ విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. వయసు భారమై,అనారోగ్యం పాలై, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి రవాణారంగంలో పనిచేయలేని ప్రతి కార్మికుడికి నెలకు రూ.3,500 పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రుణ సదుపాయం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమేష్,టిపిసిపిటియు రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ కుమార్, స్వఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచంద్రం, రాష్ట్ర కార్య దర్శి సుధాకర్, గంగాధర్, ట్రాన్స్పోర్ట్ రంగం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా అధ్యక్షులు గోపగోని రవి, జేఏసీ అధ్యక్షులు జేరిపోతుల కుమార్, ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు సతీష్, సీఐటీయూ జిల్లా నాయకులు జోగు ప్రకాష్, ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా కోశాధికారి బూడిద ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి పొదల నాగరాజ్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వడ్డేపల్లి బ్లెస్సింగ్, గాడి సుభాషిని, రమేష్, లక్ష్మణ్, మల్లేష్ రాజ్, వెంకటేష్, శంకర్, శ్రీనివాస్, శ్రావణ్ పాల్గొన్నారు.





కాజీపేట : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆర్టీసీని పరిరక్షించాలని పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల సందర్శ యాత్ర ఆదివారం కాజీపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా ట్రాన్స్ పోర్టు కార్మికులు కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వీరయ్య మాట్లాడారు. రవాణా రంగం పై ఆధారపడి బతుకుతున్న కార్మికులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేటు అగ్రిగేటర్స్ సంస్థల దోపిడి నుండి కేరళ రాష్ట్ర ప్రజలను కాపాడడం కోసం కేరళ ప్రభుత్వం సవారి అనే యాప్ ను ప్రయోగాత్మకంగా అమలు చేస్తోందని, త్వరలో రాష్ట్రమంతా విస్తరించబోతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆర్టీసీని పరిరక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఆర్టీసీలో కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ప్రభుత్వ ట్రాన్స్ పోర్టు కార్మికులను చైతన్య వంతులను చేయడం కోసం సంఘర్షయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రవాణా రంగ కార్మికుల కోసం 1000 కోట్లతో ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ వేల్పుల సారంగపాణి, మెట్టు రవి, బొల్లారపు సంపత్, పుల్ల అశోక్, నాయకులు తొట్టె మల్లేశం కార్మికులు పాల్గొన్నారు.

వరంగల్ : రవాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘర్షణ యాత్ర రథసారథి వీరయ్య డిమాండ్ చేశారు. సంఘర్షణ యాత్ర రథసారధి వీరయ్య వరగల్ జిల్లా కేంద్రంకు చేరుకున్న సందర్భంగా పోచమ్మ మైదాన్ కాశీబుగ్గ సిఐటియు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంధ్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రవాణ రంగ కార్మికులకు రూ.10లక్షల వరకు ఆర్థిక సహకారం అందే లా ప్రభుత్వ బీమా తీసుకురావాలన్నారు. కార్మికులకు అడ్డాలు , పార్కింగ్ ప్లేస్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంవీ ఆక్ట్ సవరించకుంటే ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ బి బాబా, జిల్లా ఉపాధ్యక్షులు వంగారి రవీందర్, బొనగాని నాగేష్, సిఐటియు నాయకులు వేముల శ్రీనివాస్, దామెర రమేష్, దండు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర జీపు జాత ఆదివారం సాయంత్రం హనుమకొండ డిపో వద్ద ప్రచార రథసారథులు ఏఐఆర్టి డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వీరయ్య ,పి శ్రీకాంత్ లకు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు) వరంగల్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ప్రజా రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సంఘర్షణ యాత్ర జయప్రదం కావాలని ఆర్టీసీ కార్మికులు ఆకాంక్షించారు. హన్మకొండ డిపో వద్ద అధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడారు. ప్రజాజీవనంలో మమేకమైన పనిచేస్తున్న రవాణా రంగ కార్మికుల పని పరిస్థితులు వారి సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీ ప్రభుత్వ రంగంలో ఉండటం మూలంగానే అనేకమంది ప్రయాణించడానికి ఆర్టీసీ అనుకూలంగా ఉందన్నారు. ఆర్టీసీ ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఆర్టీసీ యాక్ట్ 1950 ప్రకారం ప్రభుత్వాలు 1: 2 రేషియోలో మూలధన పెట్టుబడి ఆర్టీసీలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదన్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎస్ రావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన రెండు పీఆర్సీలు, సిసిఎస్, పిఎఫ్ బకాయి డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు రాత్రి 8 గంటల లోపు దిగే డ్యూటీలను వేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె ప్రభాకర్ రెడ్డి రాగుల రమేష్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ రామచందర్, ఎల్లయ్య, హనుమకొండ డిపో అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎస్ కుమార్, పి మహేందర్, వరంగల్ వన్ డిపో, వరంగల్ టు డిపో నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.

ఆ నేతలపై 'ఈటెల' స్కెచ్..

- ఎమ్మెల్యేలకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ను ఓడిం చడానికి నాడు ఆ నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించి భంగపడ్డ పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్‌లపై ప్రతీకారం తీర్చుకుంటానని ఎన్నికల్లో విజయం సాధించిన ఈటెల రాజేందర్ ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాలపై 'ఈటెల' ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. 'ఈటెల'ను ఓడించడానికి నాడు ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, నన్నపనేని నరేందర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఉత్కంఠభరితంగా సాగిన ఆ ఉప ఎన్నికలో ఈటెల రాజేందర్ విజయం సాధించారు. దీంతో తనపై దుష్ప్రచారం చేసి ఓడించే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యేలను వారి నియోజకవర్గాల్లోనే ఓడిం చడానికి కృషి చేస్తానని 'ఈటెల' బహిరంగంగానే ప్రకటించారు. అందులో భాగంగానే పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతిని బిజెపిలో చేర్పించారు. తాజాగా ఆ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ డాక్టర్‌ను పార్టీలో చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో పరకాల నియోజకవర్గంలో 'ఈటెల' స్కెచ్ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. 'చల్లా'ను ఓడించడానికి 'ఈటెల' భారీ స్కెచ్‌తో వున్నారన్న ప్రచారం నియోజకవర్గంలో జరుగుతుండడం ఆసక్తికరంగా మారింది.

హుజురాబాద్ ఉప ఎన్నికల్లో పార్టీ అధినేత, సిఎం కేసీఆర్ మెప్పు పొందడానికి ఈటెల రాజేందర్‌ను ఓడించడానికి తీవ్రంగా శ్రమించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇప్పుడు తీవ్ర సమస్యల్లో చిక్కుకున్నారు. తనను ఓడిం చడానికి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రచార బాధ్యతలు తీసుకొని తీవ్ర విమర్శలు చేసిన బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్‌లను ఓడించడంపై 'ఈటెల' దృష్టిపెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. నాడు హుజురాబాద్ ఉప ఎన్నికల్లో 'ఈటెల'ను ఓడించడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, నన్నపనేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఇందులో ప్రధానంగా పరకాల, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, నన్నపనేని నరేందర్‌లు 'ఈటెల'పై తీవ్ర విమర్శలు చేశారు. ఉప ఎన్నికల్లో ఈటెల రాజేందర్ విజయం సాధించిన అనంతరం తన నియోజ కవర్గంలోకి వచ్చి తనపై తీవ్ర విమర్శలు, దుష్ప్రచారం చేసి పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి తనను ఓడించే ప్రయత్నం చేశారో, వారిని సైతం ఓడిస్తానని 'ఈటెల' నాడు చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో బిజెపి నాయకత్వం రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడానికి 'ఈటెల' సారధ్యంలో చేరిక కమిటీని నియమించింది. ఈ కమిటీ రాష్ట్రస్థా యిలో బిఆర్ఎస్ నుండి కీలక నేతలను బిజెపిలో చేర్చుకునే ప్రయత్నాన్ని ముమ్మరం చేసింది.

ఆ ఎమ్మెల్యేలకు తప్పని తిప్పలు..

హుజురాబాద్ ఉప ఎన్నికల్లో 'ఈటెల'ను ఓడించడానికి తీవ్రంగా కృషి చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఓడించడానికి 'ఈటెల' తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే పరకాల నియోజకవర్గంపై కన్నేసిన 'ఈటెల' అక్కడ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తమ్ముడు ప్రదీప్‌రావును బిజెపిలో చేర్చుకున్న విషయం విదితమే. వర్ధన్నపేట నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను దెబ్బతీయడానికి 'ఈటెల' భారీ స్కెచ్‌తో వున్నట్లు సమాచారం. వర్ధన్నపేటలో బిజెపి తరుపున మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డి నియోజకవర్గంలోనే వుండి పనిచేస్తున్నారు. తనను ఓడించడానికి తీవ్రంగా ప్రయత్నించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పని పట్టడానికి తనకు లభించన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో 'ఈటెల' వున్నట్లు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిణామాలు అటు బిఆర్ఎస్‌లో, ఇటు బిజెపిలోనూ చర్చనీయాంశంగా మారాయి.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం : ఎమ్మెల్యే గండ్ర

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారె రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమైనదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టిసి డిపోలో ఆదివారం రెండు కొత్త సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దిన దినాభివృద్ధి చెందుతున్న భూపాలపల్లిలో మరిన్ని సర్వీసులు నడిచేలా యాజమాన్య చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ గమ్య స్థానం చేరుకోవడం కొరకు ఆర్టీసీ బస్సు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సు సంస్థలో నైపుణ్యం గల డ్రైవర్, కండక్టర్, నైపుణ్యం గల కార్మికులు పని చేస్తున్నారు.ఆర్టీసీ అభివద్ధి వారి కషి అమోఘం అని తెలిపారు.భూపాలపల్లి డిపో లో ప్రస్తుతం 78బస్సులు సర్వీసులు నడుస్తున్నాయని కొత్త రెండు బస్సు లతో 80 బస్సులు ఉన్నాయని తెలిపారు.మరిన్ని కొత్త బస్సులు మంజూరు కావాలని రవాణా శాఖ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ ను ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు.సుదూర ప్రాంతాలకు, తీర్థయాత్రలకు సర్వీసులు నడిపించాలని కోరారు. అవి వస్తే బెంగళూర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి సర్వీస్ లు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం కొనసాగిస్తూ, ఆర్టీసీ అభివద్ధి కి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-టేకుమట్ల



ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఆదివారం స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని వివిధ గ్రామాల 51 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.51 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి' షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. రైతుబంధు,రైతు బీమా దేశానికే ఆదర్శం అన్నారు. త్వరలో గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా ఉంచాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అన్నారు. అనంతరం మండలంలోని రామకష్టాపూర్ వి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద రూ.47 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, తాసిల్దార్ రామారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలు యువతలో సమైక్యత భావాన్ని పెంచుతాయి

- ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



గ్రామీణ క్రీడలు యువతలో సమైక్యత భావాన్ని పెంచుతాయని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు మండలం జాకారం గ్రామంలో వల్లల కిట్టయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలను సీఐ మేకల రంజిత్ కుమార్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పొరిక గోవింద్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్‌తో కలిసి ఆదివారం సీతక్క ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం అతిథులను నిర్వాహకులు శాలులతో సత్కరించారు. సర్పంచ్ దాసరి రమేష్, పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, సర్పంచ్ గండి కల్పన కుమార్, ఎంపీటీసీ ఆరెందుల రాధికకుమార్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దామోదర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లాల్ పాషా, ఉపసర్పంచ్ ప్రశాంత్, డీవైఎఫ్ఐ నాయకులు రవీందర్, ఓదేలు, బలుగూరి నవీన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి



పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి,పట్టణ ,మండల ,బ్లాక్ కాంగ్రెస్ నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారయణరావు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటిని తడుతూ కాంగ్రెస్ విధివిధానాలను వారితో మమే కం చేస్తూ పనిచేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు అభిమా నులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీల సంక్షేమం కోసం కృషి

- మంత్రి కొప్పుల,చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని కషి చేస్తుందని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ములుగు రోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్లో నియోజకవర్గ మైనారిటీ కమిటీ హాల్‌లో ఆదివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై ప్రసంగించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీల సమస్యలు ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. షాధి ఖాన, మైనారిటీల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కన్వెన్షన్ సెంటర్, సబ్సిడీ రుణాల మంజూరు యూనిట్ల సంఖ్యను పెంచాలని చీఫ్‌విప్ అన్నారు. అనంతరం మైనార్టీ నాయకులతో కలిసి మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ములుగు రోడ్డులోని మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. విద్యార్థులను సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, జిల్లా మైనార్టీ నాయకులు నయిముద్దిన్, అబ్దుల్ కుద్దుస్, ఖలీల్,ఆయుబ్ ఖాన్,బియాబాని,సమద్, కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జవాన్ రమేష్‌కు ఘన నివాళులు

నవతెలంగాణ-గార్ల

గార్ల మండల పరిధి పిక్లి తండా గ్రామానికి చెందిన భూక్య రమేష్ ఐటిబిఎ (ఇండో ఈ బేటన్ బోర్డు పోలీస్)గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ లోని జంగ్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు వ్యాన్ లోయలో పడి మృతిచెందాడు. కాగా రమేష్ మృతదేహాన్ని అరుణాచల్ ప్రదేశ్ నుండి స్వగ్రామమైన పిక్లితండాకు అంత్యక్రియల నిమిత్తం తరలిస్తున్న క్రమంలో ఆదివారం మండల కేంద్రం లో వేలాది మంది ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, ప్రజలు,స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రజలు తరలివచ్చారు. జాతీయ జెండాల చేత పట్టుకుని ద్విచక్ర వాహనాలతో పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీతో పిక్లితండాకు చేరుకున్నారు. రమేష్ ఇంటి వద్ద ప్రజల సందర్శనార్థం పార్థీవ దేహాన్ని ఉంచగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు వచ్చి వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రమేష్ మరణంతో ఈ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనంతరం ఆర్మీ అధికారిక లాంఛనాలతో స్పెషల్ బెటాలియన్ సాంప్రదాయ పద్ధతిలో రమేష్ కు గాలిలో కాల్పులు జరిపి నివాళులు అర్పించి అంత్యక్రియలు పూర్తి చేశారు. గార్ల-బయ్యారం సిఐ బాలాజీ, ఎస్సై బానోత్ వెంకన్న,జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీ,ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ లు అజ్మీర బన్సీలాల్, భూక్య రాంబాయి,యం.జ్యోతి,బి.బుజ్జి,సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎంపిటీసీలు ఎస్.రమేష్, రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, జి లక్ష్మణ్ నాయక్,కె.శ్రీనివాస్,పి.రాధాకష్ణ,ఖదీర్, సక్రు, వెంకటరెడ్డి, శాంతికుమార్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు,యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీపీ నివాళులు

ప్రమాదవశాత్తు వీరమరణం పొందిన జవాన్ భూక్య రమేష్ మృతదేహంపై వైఎస్ఆర్‌టీపీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ సుజాత మంగిలాల్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం అందించారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు యం.భాను,పాప, బాబురావు తదితరులు ఉన్నారు.



పార్టీకి కార్యకర్తలే బలం : బీఆర్ఎస్

నవతెలంగాణ -తాడ్వాయి

పార్టీకి కార్యకర్తలే బలమని, రాబోయే రోజుల్లో పార్టీని ఎప్పటిలాగే పతాక శీర్షికన నిలబెట్టేందుకు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండలఇంచార్జ్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య అధ్యక్షతన న్విహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడారు. పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్న వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లటంలో కార్యకర్తల కృషే ప్రధానమన్నారు. అనంతరం మండలంలో పూర్తిస్థాయి కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, సర్పంచ్ లు పుల్లూరు గౌరమ్మ, గుర్రం రమ సమ్మిరెడ్డి, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కాయితి లింగచారి, మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ పునరుద్ధరణ కమిటీ అధ్యక్షులు కొర్నెబెల్లి శివయ్య, మాజీ ఎంపిటిసి నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జీతాలు పెంచే వరకు సమ్మెలోకే...

- విధులు బహిష్కరించిన వాల్వో డ్రైవర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఏండ్ల తరబడి పని చేస్తున్నా సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదని, చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమవుతుంది ఓసీ2 వాల్వో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నుంచి సమ్మె చేస్తున్నట్లు ప్రకటించి సమ్మె నోటీసును సంబంధిత సింగరేణి అధికారులకు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీతాలు పెంచే వరకు యాజమాన్యం స్పందించే వరకు తాము విధులు నిర్వహించమని సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సింగరేణి ఏరియా పరిధిలోని ప్రతీ డివిజన్ లో డ్రైవర్లకు ఇస్తున్న మాదిరిగానే తమకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెట్టిచాకిరి చేయించుకుంటూ అందరికంటే తక్కువ జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం, సంబంధిత అధికారులు స్పందించే వరకు సమ్మె చేస్తామని ఏ ఒక్కరము కూడా విధులకు హాజరవమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ కుమార్, మోకిడి సంపత్, మేకల ప్రవీణ్, మెడుదల శ్రీనివాస్, సూరం మహిపాల్, మేకల అశోక్, నిమ్మల రాజు, పులి రాజ్ కుమార్, పసులోటి శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక









26 నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర : కాంగ్రెస్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జనవరి 26 నుండి హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర ప్రారంభమవుతుందని, ప్రతి నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ జెండాను ఎగురవేసి యాత్రను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యాత్ర సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర విజయవంతమైన సందర్భంగా దానికి కొనసాగింపుగా ఈ యాత్ర చేపట్టాలని నిర్ణయించినట్టు చెప్పారు. పాదయాత్ర రెండు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ఈ నెల 10 న మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. మండల అధ్యక్షులు, మండల్/బ్లాక్ ఇన్‌ఛార్జిలను నియమించాలన్నారు. పాదయాత్ర సందేశాన్ని లేఖ ద్వారా ఇంటింటికి అందించాలని , వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పరకాల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఐఎన్‌టీయూసీ జిల్లా చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, మాజీ కార్పొరేటర్ నస్మీ జహాన్, తదితరులు పాల్గొన్నారు.



జీఎస్సార్‌ను విమర్శించడం సరికాదు : కాంగ్రెస్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పదవి లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న గండ్ర సత్యనారాయణ రావును బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరైంది కాదని పీఏసీఎస్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలునేని లింగారవు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కేసీఆర్ అనేక హామీలను ఇచ్చి అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతున్న గండ్ర సత్యనారాయణకు ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ నెల 6న మండలకేంద్రంలో ఇల్లు లేని నిరుపేదల కోసం ఇల్లు కట్టించాలని ఒక రోజు నిరసన దీక్ష కార్యక్రమం విజయవంతం కావడంతో తట్టుకోలేక బీఆర్ఎస్ మండల ప్రతినిధులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయిలో అసెంబ్లీలో ఒక్కరోజు కూడా ప్రజల పక్షాన మాట్లాడిన సందర్భం లేదన్నారు. జీఎస్సార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వకుంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముందు, జిల్లా కలెక్టర్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మండ రవి, టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, ప్రసాద్, తక్కళ్లపల్లి రాజు,రఫీ, రాము, దేవందర్ రెడ్డి, పరశరాములు, నర్సింగ రావు, రాములు గౌడ్, శ్రీనువాసు, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు నిర్మించాలి : సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ- శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామ శివారు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందజేసి, పక్కా గృహాలు నిర్మించివ్వాలని సీపీఐ(ఎంఎల్) రెవల్యూషనరీ ఇన్షియేటివ్ తెలంగాణ కమిటీ కార్యదర్శి గడ్డం సదానందం డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 632/1, 633 ప్రభుత్వ స్థలంలో గుడిసె స్థలాలను ఆయన సందర్శించి పరిశీలించారు. వారి బాధలను అడిగి తెలుసుకుని ఆయన మాట్లాడారు. గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఇంటి స్థలాలను సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యమేలుతున్న మనువాద, ఫాసిస్ట్ పాలనను వ్యతిరేకించే శక్తులన్నిటితో కలిసి ఐక్య పోరాటంలో పాల్గొంటామని చెప్పారు. మండల నాయకులు పరకాల తిరుపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోట్ల ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతల భాస్కర్, మండల నాయకులు మారపల్లి రవీందర్, బి ఎస్ ఎస్ నాయకులు సుమన్, సామాజిక కార్యకం కొమురయ్య పాల్గొన్నారు.



షైన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బ్యాలెన్స్‌డ్ డైట్‌పై ఐఐఎస్ఈఆర్-2023 ప్రాజెక్ట్‌లో షైన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. గ్రేడ్ 5 విద్యార్థులు బి నిత్యశ్రీ, కె. డ్రామాస్ రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆదివారం విజేతలకు రూ.4000 విలువైన చెక్కును బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందానికి చైర్మన్ ఎం కుమార్ యాదవ్, డైరెక్టర్ ఎం రమ, ప్రిన్సిపల్ సబెతా, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

'జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి'

నవతెలంగాణ-హన్మకొండ

సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా విద్య శిక్షణ కేంద్రం డైట్‌లో వరంగల్, హనుమకొండ జిల్లాల యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఉభయ జిల్లాల ఉపాధ్యక్షురాలు మర్రి అన్నా దేవి, ఎస్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యురాలు డాక్టర్ ఏ విద్యాదేవి, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ మోహన్‌లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సావిత్రిబాయి



పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలని అనానరు. బడుగు జీవుల చదువు కోసం, ప్రత్యేకంగా బాలికల చదువు కోసం అనేక వివక్షలను ఎదిరించి విద్య వ్యాప్తికి కృషి చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ అన్ని రంగాల్లో బాలికలు, మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందన్నారు. దీనిని రూపుమాపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం వరంగల్ హనుమకొండ జిల్లాల నుంచి 80 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివ రెడ్డి, తాటికాయల కుమార్, పెండం రాజు, ఏ నిర్మల, గ్లోరీ రాణి, పి చంద్రకళ , సువర్ణ గ్రేస్, టీ పణి,ఎస్ రమాదేవి, ఉదయశ్రీ, డి అరుణ, సిహెచ్ రవీందర్ రాజు, సీఎస్ ఆర్ మల్లిక్, మెకిరీ దామోదర్, సి సుజన్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి

- కేబీ ఆర్గానిక్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రవణ్‌కుమార్

నవతెలంగాణ- ములుగు

మిరప తోటలలో ప్రస్తుత పరిస్థితుల్లో ఉధృతంగా కనిపిస్తున్న తామర పురుగుల నివారణ చర్యలు చేపట్టాలని కేబి ఆర్గానిక్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, పోట్లాపూర్, పంచోత్కపల్లి, కొత్తూరు కాశి దేవి పేట గ్రామాల్లో కేబి ఆర్గానిక్స్ బృందం మిరప తోటలను పరిశీలించింది. ఈ సందర్భంగామ శ్రావణ్ కుమార్(టెక్నికల్) మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది సూచన మేరకు ఎరువులు, మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ప్రతినిత్యం తోటను పరిశీలిస్తూ మార్పులను



చూస్తూ నివారణ చర్యలు చేపడితే తామర పురుగుల నివారణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేబీ ఆర్గానిక్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ బుచ్చిరెడ్డి రైతులు భూక్య పాప, జమలాపురం సాంబయ్య అజ్మీర రాజు రాజేందర్ గుగులోతు రతన్ సింగ్ గుగులోతు సంకర్ తదితరులు పాల్గొన్నారు.

గీత ముఖర్జీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

- ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొరిమి కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి

గీత ముఖర్జీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ కొనియాడారు. ఆదివారం స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో గీతా ముఖర్జీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గీతా ముఖర్జీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ మహిళలలో చైతన్యం తేవడానికి మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని గీత ముఖర్జీ ఒక భారతీయ రాజకీయవేత్త , సామాజిక కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించారని సిపిఐ అభ్యర్థిగా పశ్చిమ బెంగాల్లోని పనస్కురా నియోజకవర్గం నుండి 1967 నుండి 1977 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, 1980 నుండి 2000 వరకు ఏడుసార్లు ఎన్నికయ్యా



రన్నారు. ఆమె భారత కమ్యూనిస్టు పార్టీ మహిళా విభాగం అయిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ అధ్యక్షురాలిగా కూడా కొనసాగిందని అన్నారు. "దేశంలోని పార్లమెంటరీ ఎన్నికల్లో మహిళలకు 1/3 వంతు రిజర్వేషన్ చట్ట సభల డిమాండ్కు ఆమె నాయకత్వం వహించారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు మోట పలుకుల సుజాత, నాయకులు అనిత, కంచ ఐలమ్మ, అన్నం రామ్, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముకునూర్‌లో కార్డన్ సెర్చ్... గుడుంబా పట్టివేత

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో కమ్యూనిటీ ప్రోగ్రాం లో భాగంగా ముకునూర్ గ్రామంలో ఆదివారం ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో దేవరనేని రాజేశ్వర్‌రావు కిరాణా షాపులో విక్రయిస్తున్న అయిదు లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం చేసి కేసు నమోదు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గుడుంబా విక్రయించినా, తయారు చేసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మావోలకు సహకరించవద్దని, ఎవరైనా అనుమానితులు కనిపిస్తే సమా



చారం అందించాలన్నారు. కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు, సివిల్ సిబ్బంది ఉన్నారు.

ఆదివాసి నాయకపోడ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -మహాముత్తారం



ఆదివాసి నాయకపోడ్ సేవ సంఘం మహాముత్తారం మండల కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షులుగా రాం నేని వెంకట్రాజం, ఉపాధ్యక్షులుగా గందే లస్మయ్య, ప్రధానకార్యదర్శిగా ఇనుముల మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బెల్లంకొండ బొందయ్య, కోశాధికారి గా ఓల్లాల సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి గుంటి రమేష్, కోశాధికారి తోట రాకేష్, ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య. కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, ప్రచార కార్యదర్శి ఇనుముల సంతోష్, డివిజన్ అధ్యక్షులు గాదె రవీందర్, ప్రధానకార్యదర్శి బోధ రాజు, డివిజన్ ప్రచార కార్యదర్శి బైరి కొమ్మయ్య, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంనేని సురేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోరిగే కిరణ్, నాయకపోడ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోట అశోక్, డివిజన్ ఉపాధ్యక్షులు గుంటి నాగరాజు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ - ఐనవోలు

కొండపర్తి గ్రామంలో ఫిబ్రవరి 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు నూతనంగా ఏర్పాటు చేసే గ్రామ దేవత బొడ్రాయి, ధ్వజ స్తంభాలు ప్రతిష్ఠ పండగలకు హాజరు కావాలని వర్ధన్నపేట శాసనసభ్యులు రమేష్‌ని హనుమకొండ ప్రశాంత్ నగంలో తన స్వగృహంలో కలిసి ఆహ్వానించడం జరిగింది. అనంతరం బొడ్రాయి ధ్వజ స్తంభాల ప్రతిష్ఠాపన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ కుల పెద్దలు, యువకులు, కుల సంఘాల సభ్యులు గ్రామంలోని అన్ని కుల సంఘాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూపార్కు అధికారులకు కొండ గొర్రె పిల్ల అప్పగింత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామం లో గొర్రెల మందలో ఉన్న కొండ గొర్రె పిల్లను ఆదివారం పస్రా రేంజ్ సిబ్బంది సురక్షితంగా వరంగల్ కాకతీయ జూ పార్కు అధికారులకు అప్పగించారు. పస్రా అటవీ రేంజ్ అధికారి మాధవి శీతల్ కథనం ప్రకారం.. చల్వాయి గ్రామానికి చెందిన జంపాల సమ్మయ్య గొర్రెలను మేపుకు పోతున్న క్రమంలో కొండ గొర్రె పిల్ల మందలో కలిసి వచ్చింది. కొద్ది రోజులుగా సమ్మయ్య వద్ద పెరుగుతున్న కొండ గొర్రె పిల్లను నేడు వరంగల్ కాకతీయ జూ పార్క్ అధికారులకు అప్పగించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ వేణుగోపాల్ బీట్ ఆఫీసర్ తేజావత్, దీప్ లాల్ లు పాల్గొన్నారు.



మాడ గెస్ట్ హౌస్‌ను తీర్చిదిద్దుతాం : సర్పంచ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని మాడ గెస్ట్ గౌస్‌ను కంటి వెలుగుకు వసతి కేంద్రంగా కేటాయించి దానిని తీర్చిదిద్దుతామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఆదివారం ఆర్‌డూబ్ల్యూఎస్ ఏఈ వినయ్ కుమార్‌తో కలిసి మాడగెస్ట్ హౌస్‌ను ఆయన పరిశీలించారు.ఈ నెల 18 నుండి ప్రారంభయ్యే కంటి వెలుగుకు అధికారులు, యంత్రాంగం బస చేసేందుకు వీలుగా గెస్ట్ హౌస్‌ను సిద్ధం చేయను న్నామని తెలిపారు. తాగునీటి సరఫరా, టాయి లెట్స్‌కు మరమ్మత్తులు చేయనున్నామని అన్నారు. అన్ని అంగులతో మరమ్మతులు చేస్తామని అన్నారు

జీపీని సర్పంచ్ సందర్శన

మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పబ్లిక్ టాయిలెట్స్, మూత్రశాలల నిర్మాణ నిమిత్తం ఆదివారం సర్పంచ్ శ్రీపతిబాపు, ఏఈ వినయ్ కుమార్‌తో కలిసి జీపీని సందర్శించారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు సిబ్బంది, ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మండల వైద్యాధికారి స్పందన

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు నూతనంగా వచ్చిన డాక్టర్ స్పందన ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య దృష్ట్యా సేవలు అందించడంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కల పెంపకానికి ప్రత్యేక చర్యలు : పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట

163 వ జాతీయ రహదారికి ఇరువైపులా మధ్యలో చెట్లు తొందరగా పెరిగే విధంగా ప్రత్యేక పద్ధతుల్లో చర్యలు చేపడుతున్నట్లు పస్రా పంచాయతీ కార్యదర్శి పూనెం శరత్ బాబు తెలిపారు. ఆదివారం పస్రా పంచాయితీ పరిధి 163 వ జాతీయ రహదారి వెంట మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. డివైడర్ మధ్యలో మొక్కలు పెంచేందుకు అనుకూలంగా మట్టి లేకపోవడం మట్టిని మార్చడంతో పాటు నీడనిచ్చే మొక్కలను ఎంపిక చేసుకుని నాటిస్తున్నట్లు తెలిపారు. మొక్కలను త్వరితగతిన పెంచి హరిత పంచాయతీగా మండలంలో ముందుంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమయ అనుకూలంగా సస్యరక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మొక్కల సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ముగిసిన కాకతీయ గ్రామీణ కళామేళా...

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాబార్డ్ వరంగల్ క్లస్టర్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకతీయ గ్రామీణ కళామేళా ఆదవివారం ముగిసింది. జనవరి 5 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఈ మేళాలో మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రజలను ఆకట్టుకున్నాయి. ముగింపు ఉత్సవాలకు నాబార్డ్ రీజియన్ సిఎల్ చంద్రశేఖర్, రవి హాజరై కళాకృతులను పరిశీలించారు. స్టాల్స్ పెట్టిన ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలు నూతన సంవత్సర క్యాలెండర్ అందజేశారు.



జాగ్రత్తగా ఉండాలి : కాజీపేట ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కాజీపేట ఏసీపీ పి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం బస్టాండ్ కూడలి వద్ద ఎస్సై జక్కుల పరమేష్ పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తుందన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచితులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహన యజమానులు వాహన పత్రాలతోపాటు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే శిక్షతోపాటు జరిమానా ఉంటుందన్నారు. పోలీస్ స్టేషన్ ప్రహరికి సామాజిక స్పృహ కలిగేలా రంగులతో బొమ్మలు వేయించిన ఎస్సైను అభినందించారు. పోలీస్ స్టేషన్ భవనానికి సైతం పెయింటింగ్ వేయించాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది బి రాజు, బక్కయ్య, కుమారస్వామి, వెంకన్న, సోమేశ్వర్ నాయక్, మహేందర్, దామోదర్ , తదితరులు పాల్గొన్నారు.



క్రిమినల్ కేసులు : ట్రాన్స్కో ఏఈ రాజ్‌కుమార్

నవతెలంగాణ - శాయంపేట

దళిత కాలనీవాసులు అక్రమ విద్యుత్ వినియోగించకుండా విద్యుత్ మీటర్లు బిగించుకొని విద్యుత్తును సక్రమంగా వినియోగించుకోవాలని, విద్యుత్ చౌర్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని ట్రాన్స్కో ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. మండలంలోని మాందారిపేట గ్రామంలోని దళిత కాలనీలో ఆదివారం ఏఈ రాజమౌళి, విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరిగి విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని కాలనీవాసులను చైతన్యవంతులను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎసీలకు 101 యూనిట్ వరకు విద్యుత్ సంస్థ నుండి ఉచిత విద్యుత్ అందుతుందని తెలిపారు. 101 యూనిట్ దాటిన తర్వాత విద్యుత్ బిల్లులు చెల్లించాలని సూచించారు. లైన్మెన్ రాములు, మంద సంతోష్ బాబు, సిబ్బంది అక్కినపల్లి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండలం లోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామాజిక సేవ రత్న అవార్డు అందుకున్న ఆకుల సుభాష్‌ను ముదిరాజ్ నాయకులు ఆదివారం సన్మానించారు. ముదిరాజ్ మండల అధ్యక్షుడు అల్లం స్వామి ముదిరాజ్ గణపురం మత్స్యశాఖ సోసైటీ డైరెక్టర్ అచ్చునూరి సంపత్ ముదిరాజ్, బుద్దారం ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు మాల రవి ముదిరాజ్, ముదిరాజ్,జిల్లా నాయకులు ఆకుల దామోదర్ ముదిరాజ్, గూల్ల సమ్మయ్య ముదిరాజ్ మండల నాయకులు అల్లం రవి ముదిరాజ్, గడ్డమిది సదయ్య తదితరులు పాల్గొన్నారు.



వేలేరు ఉపాధ్యాయినులకు అవార్డ్

నవతెలంగాణ-వేలేరు

సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డ్స్ వరంగల్ డైట్‌లో ఇచ్చారు. కాగా వేలేరు మండలం ఎంపిపిఎస్ నుంచి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం బి.లీలా బాయి, కేజీబీవీ సీఆర్టీ తిరుమల, టిఎస్ఆర్ఎస్ ఆర్ మంజుల ఎంపికయ్యారు. వారిని వరంగల్ డైట్ లో జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోంయుక్త, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సధశివరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండం రాజు, జిల్లాకార్యదర్శి నవీన్, వేలేరు మండలం అధ్యక్షులు గడ్డి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి కుటుంబ రావ్, మండల ఉపాధ్యాయులు సన్మానించారు.




క్రీడా రంగంలో రాణించాలి : శ్రీను బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు. మంథని నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ శ్రీపాద ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం ప్రారంభించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు , అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



మతతత్వాన్ని, కులతత్వాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్రంలో బీజేపీ కులాలను, మతాలను రెచ్చగొట్టడంతో దేశంలో అల్లర్లు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని కోటి 36 లక్షలతో ఆర్అండ్‌బి టి రోడ్, సీసీ రోడ్డుకు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. మండలంలోని తిమ్మంపేటలోని మహిళ కమిటీ హాల్, గౌడ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని రడపాక సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దళితులను లెక్కచేయడం లేదని విమర్శించారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు బట్ట కట్టిన దాఖలు లేవని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకువస్తే, రైతులు ఉద్యమాలు చేసి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేని బిజెపి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, సంక్షేమ పథకాలతో అందరినీ ఆదుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలాగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని సంకల్పంతో సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చడం జరిగిందన్నారు. భారత దేశ ప్రజలు కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారన్నారు. స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం జరిగిందని తెలియజేశారు. అనేక రిజర్వాయర్లతో నెలకొల్పి రైతు పంట పొలాలకు మూడు పంటలకు సరిపడా నీరందించడం జరుగుతుందన్నారు. నీటి ఎద్దడి నివారించడం కోసం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, సర్పంచ్ బల్లెపు వెంకట నరసింహారావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లెందుల మొగిలి స్రవంతి, యారా నీలమ్మ సోమిరెడ్డి, సర్పంచులు తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, ఇల్లందుల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, యూత్ మండల అధ్యక్షులు తాటికాయల చేతన్, మహిళా మండల అధ్యక్షురాలు గోలి కవిత, టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలను జయప్రదం చేయండి

కబడ్డీ క్రీడల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ పరిధిలోని చాగల్లు గ్రామంలో ఈనెల 12నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని ఒలంపిక్ క్రీడల అసోసియేషన్ టెక్నికల్ డైరెక్టర్, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూసురు జగదీశ్వర్ యాదవ్ అన్నారు. ఈపోటీలు మండలంలోని చాగల్ గ్రామంలో జరుగనున్న నేపథ్యంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి సమక్షంలో ఆదివారం క్రీడా స్థల ఏర్పాట్లను సందర్శించి ఆటల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సూచన సలహాలు మేరకు క్రీడలు ఏర్పాటు చేశామని అన్నారు. కబడ్డీ ఆట ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని అన్నారు. 47 దేశాల్లో కబడ్డీ పోటీలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఆసియా క్రీడలలో భాగంగా ఇండియా గెలుపొంది ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. రాష్ట్రంలో కూడా 3 సీజన్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఆటగాళ్ళు తమ జీవనోపాధిని ఎలా సంపాదించుకోవాలనే చింత లేకుండా ఆటపై పట్టు కలిగి, ఆర్థికంగా బలపడాలని పలు దశలుగా కబడ్డీ అసోసియేషన్ తరపున పోటీలు నిర్వహించి, చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. 33 జిల్లాల్లో అసోసియేషన్ ఏర్పాటు జరిగిందని, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు నైపుణ్యత, ప్రతిభ కనపర్చే విధంగా ఎల్లవేళలా సహకారం అందించి, ఉన్నత స్థితిలో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 12, 13, 14 న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలను క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు సారంగపాణి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపొందిన జట్లను మొదటి బహుమతిగా కడియం ఫౌండేషన్ సహకారంతో ఒక లక్ష, రెండో బహుమతి 50వేలు, 3వ బహుమతి 30వేలు, నాల్గవ బహుమతి 20వేలు, ఐదవ బహుమతి, ఆరవ బహుమతి పదివేల రూపాయల బహుమతి దాతల సహకారంతో అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఆటలు ముగిసేంత వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం 9966868076, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నర్సింగం, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, ఆర్ఆర్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర టెక్నికల్ బోర్డ్ కన్వీనర్ చంద్ర మోహన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్, స్వాగత యూత్ అధ్యక్షుడు కూన రాజు, ఉపాధ్యక్షుడు దోమల రమేష్, ప్రధాన కార్యదర్శి కూన రమేష్, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, స్వాగత్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బద్రుకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి దారావత్ శివాజీ తండ్రి దారావత్ బద్రు నాయక్(68) ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. అదే విధంగా మండలంలోని బాలాజీపేటలో మృతి చెందిన గుగులోతు వల్మ మృత దేహాలకు బీఆర్ఎస్ నాయకులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగులు ఐలయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, ఎంపీటీసీలు జర్పుల కవిత శ్రీను నాయక్, వజ్జ భద్రయ్య, బాలాజీపేట ఉప సర్పంచ్ తంగేళ్లపల్లి వీరభద్రం, నాయకులు వెంకన్న, తునికిపాటి నాగేందర్, మాలుసుర్, మురళి, మక్కు, ఇస్లావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బద్రుకు విప్లవజోహార్లు ఎర్పీ...

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ కార్యదర్శి దారావత్ బద్రు అకాల మరణం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ బద్రు మృతదేహం పై అరుణ పతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించింది. వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపింది. అనంతరం రామచంద్రుల మురళి అధ్యక్షతన జరిగిన సంతాప సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ లాలు టీచర్ మాట్లాడుతూ బద్రు చిన్నతనం నుండే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని పార్టీలో చేరి గత 30 సంవత్సరాలుగా అనేక ప్రజా పోరాటాల్లో రైతాంగ పోరాటాల్లో పాల్గొని ముఖ్యపాత్రను పోషించాడని అన్నారు. బయ్యారం పెద్ద చెరువు ఆయకట్టు రైతు కమిటీలో సభ్యునిగా కొనసాగుతూ చివరి పంట పొలాలకు నీరు అందించడంలో ముఖ్య పాత్రను పోషించాడని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమాల్లో విధిగా తాను హాజరయ్యేవాడని కొనియాడారు. బద్రు మరణం వారి కుటుంబానికే కాకుండా ప్రజా ఉద్యమాలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ఉద్యమానికి తీవ్రం నష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందగిరి సత్యం, అజ్మీర తులసి, మాలోతు రాంజీ, ఇస్లావత్ శ్రీను, జాటోత్ బిక్షం, ఇస్లావత్ జయరాం, ఇస్లావత్ రాము, బొల్లం సోమక్క, అజ్మీరా సర్వణ్ తదితరులు పాల్గొన్నారు.



పది కేజీల బియ్యం ఇవ్వాలి : సీపీఐ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పేద ప్రజలకు గతంలో మాదిరిగా రేషన్ దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి పది కేజీల బియ్యం ఇవ్వాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యాన్ని తగ్గించడంతో లబ్ధిదారుల కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఒక్కంటికి 10 కేజీల చొప్పున బియ్యం ఇచ్చే వారన్నారు. తాజాగా ఈ నెల నుంచి ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లబ్ధిదారుల్లో ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మహమ్మారి దెబ్బకు రెండేళ్ల విలవిలలాడిన ప్రజలు నిత్యవసర సరుకులైన పప్పులు, నూనె ఇతర వంట దినుసులు, సిలిండర్ ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో పేద, మధ్యతరగతి ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. గతంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి కుటుంబానికి 16 రకాల సరుకులను ప్రజలకు పంపిణీ చేసేవారన్నారు. కానీ రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేయాల్సిన చెక్కర, పప్పులు ,నూనె ఇతర వస్తువుల పంపిణీ నిలిపివేసి కేవలం బియ్యం మాత్రమే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో నిత్యవసర సరుకులను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనాల్సి వస్తుందని, పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతో పాటు నూనె, ఉప్పు, పప్పులు, ఇతర నిత్యవసర సరుకులను సబ్సిడీ ధరలపై పేద ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.

జన్మదినాలు సేవా కార్యక్రమాలకు నాంది కావాలి

నవతెలంగాణ-తొర్రూరు

జన్మదినాలు సామాజిక సేవా కార్యక్రమాలకు నాంది కావాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు చకిలేల మణిరాజ్ అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానికులు, స్నేహితులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పరీక్షా ప్యాడులు పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మణిరాజ్ మాట్లాడుతూ పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించడం తృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరి ఆసుపత్రి ఎండి డాక్టర్ చెరుకుపల్లి సురేష్,ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూర్ అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తూర్పాటి రవి, పేర్ల జంపన్న, కిన్నెర సతీష్, స్థానికులు చిదిరాల నవీన్, సాంబశివ, పంజాల శ్రీకాంత్, రమాకాంత్ పాల్గొన్నారు.





ధర్మరుద్ర క్లినిక్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-వరంగల్

దేశాయ్ పేట్ కేఆర్ గార్డెన్స్ ఎదురుగా ధర్మరుద్ర క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు అశ్రద్ధ చేయవద్దని అన్నారు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించి డాక్టర్ సలహాల మేరకు ట్రీట్మెంట్ తీసుకోవాలని అన్నారు.అంతరం డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సుమారు 300 పైచిలుకు రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించామని రక్త, మూత్ర పరీక్షలు చేసామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ దయాసాగర్ రెడ్డి, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

వానాకాలం సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రధానంగా పత్తి మొక్కజొన్న మిర్చి, కంది పప్పు దాన్యాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు ముప్పైవేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.ఆయనతో పాటు స్థానిక నాయకులు గంగాధర్ రావు, సురేందర్ రావు, సమ్మయ్య వెంకన్న ఉన్నారు.

టీ టీడీపీ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-చెన్నరావుపేట



మండలంలోని తెలంగాణ తెలుగుదేశం పార్టీ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు అడప నర్సింగరాములు వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల అధ్యక్షుడిగా మల్లాడి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లాడి వెంకట్ నారాయణలు ఏకగ్రీవ ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో కుక్కల సాంబయ్య, రాజాలు, నాంపల్లి నరసయ్య, గుడబోయిన బిక్షపతి, శీలం సాంబయ్య, అడపా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని సందర్శించిన మంత్రి కొప్పుల



నవతెలంగాణ-మట్టేవాడ

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖామంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, తెలంగాణా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ దాస్యం వినయభాస్కర్ ఆదివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ ఈఓ శేషభారతి మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగ ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహామండపంలో ప్రధానార్చకులు భద్రఖాలి శేషు,వేదపండితులు, అర్చకులు అమ్మవారి శేషవస్త్రములు.బహూకరించి మహదాశీర్వచనం నిర్వహించి ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల శాఖ చైర్మన్ వాసుదేవరెడ్డి, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, తాటిశెట్టి విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

ఇంటింటకీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, శివకుమార్ గుప్తా



నవతెలంగాణ-రఘునాథపల్లి

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, భారత రాష్ట్ర సమితి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, కార్యదర్శి ముసపట్ల విజయ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తా అన్నారు. ఆదివారం మండలంలోని కోమల్ల గ్రామంలో కరపత్రల ద్వారా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రజలలో విశేష స్పందన లభించిందని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పని చేస్తున్నారని, ఆయనను స్పూర్తిగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంతో పాటు అన్ని గ్రామాల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక వ్యక్తి డాక్టర్ రాజయ్య అన్నారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు.మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతీ కార్యకర్తగా సైనికులుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జి తిప్పారపు రమ్య బాబు రావు, జిల్లా నాయకులు బోల్లపెల్లి వెంకటస్వామి, శ్రీనివాస్ స్థానిక సర్పంచి బోల్లపల్లి మంజుల మధుసూదన్, మాజీ సర్పంచులు ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, అడ్వకేట్ లోకుంట్ల సుజన్ కుమార్, యూత్ మండల్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, శాగ సురేష్, అశోక్, జోగు శ్రీకాంత్, మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

నవతెలంగాణ-జనగామ



సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు సీఎం కేసీఆర్ భరోసా నింపుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నేత నాగపురి కిరణ్ గౌడ్ అన్నారు.జనగామ మండలం చీటకోడూరుకు చెందిన సోనబోయిన కోటయ్య ఇటీవల ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చికిత్సకు లక్షల్లో ఖర్చయింది. విషయం తెలుసుకున్న కిరణ్ గౌడ్ చొరవ తీసుకుని రూ.60 వేలు సీఎం సహాయ నిధి నుంచి ఇప్పించారు. ఆచెక్కును ఆదివారం జనగామలో మృతుడి కుమారుడు రాజశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల లక్ష్మణ్, ఆరె సతీష్, ఉదయ్ కుమార్, రాజు, శ్రీకాంత్ చారి, వంగాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పండగలను నిర్వహించడం అభినందనీయం : కార్పొరేటర్



నవతెలంగాణ-ఎన్‌జీవోస్‌కాలనీ

విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు పాఠశాలలో జరిగే కార్యక్రమాల్లో తల్లిదండ్రులను భాగస్వాములను చేయడం అభినందనీయమని, ప్రతీ పండుగ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని హన్మకొండ బ్రైట్ బేస్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి నవయుగ ఉన్నత పాఠశాలలో ఆదివారం సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్యతిథిగా స్థానిక 59 డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ ప్రఫుల్లా కమల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ మితవింద, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలి

జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చే బాధ్యత ఆటో డ్రైవర్ల దేనని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని మడిపల్లి గ్రామ పరిధిలో ఉన్న గండి మైసమ్మ దేవాలయంలో ఆటో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆటో సంఘ సభ్యులను కలుపుకొని గ్రామదేవత దగ్గర మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నడుపుతున్న ఆటోలో ప్రయాణిస్తున్న ప్యాసింజర్‌ను క్షేమంగా గమ్యాన్ని చేర్చి మీరు కూడా క్షేమంగా ఉండాలని ఆటో డ్రైవర్లకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు బొర్రా యాకరంగులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-డోర్నకల్



సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం అని బిఆర్ఎస్ మండల ఉప అధ్యక్షులు కల్లెపు సతీష్ కుమార్ గౌడ్ అన్నారు. డోర్నకల్‌కు చెందిన పున్న రామారావుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును ఆదివారం ఎంపీ కవిత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆదుకున్న ఎంపీ కవితకు తమ పరిస్థితులు తెలుసుకొని తమ కుటుంబానికి అండగా నిలిచిన సిఎం కెసిఆర్‌కు పున్నా రామారావు కుటుంబీకులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు శ్రీను, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు దోహదం

జిల్లా గ్రంథాలయ అధికారి నవీన్‌రావు

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రంథాలయంలో పుస్తకాలు పోటీ పరీక్షలకు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు పుస్తకాలను చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి జి.నవీన్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించి 50 పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలు సంబంధించిన సుమారు 50 పుస్తకాలను శాఖ గ్రంథాలయం నెల్లికుదురులో అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం మండల కేంద్రంలో శాశ్వత గ్రంథాలయ భవనం లేకపోవడం వలన పాఠకులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని ఆ గ్రామ సర్పంచ్ కేటాయిస్తే వెంటనే భవన నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ప్రతి విద్యార్థి పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని సంపాదించాలని, ప్రభుత్వ పాఠశాల కళాశాల విద్యార్థులు తప్పనిసరిగా 100 రూపాయలు గ్రంథాల అధికారికి చెల్లించి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపల్, ఎంఈఓ చొరవ తీసుకోవాలని పిల్లల్ని మోటివేట్ చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని సీనియర్ సిటిజన్స్ విశ్రాంతి ఉద్యోగుల వద్ద ఉన్నటువంటి విలువైన పుస్తకాలను గ్రంథాలయాలకు అందజేయాలని సూచించారు అనంతరం గ్రంథాలయ అధికారి చారి అభిషేక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావుని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదగిరి రెడ్డి, టీచర్ సంధ్య, విశ్రాంతి కానిస్టేబుల్ మన్మథ రెడ్డి, నరేందర్ గౌడ్, కుర్యావుల కృష్ణయ్య, యాకయ్య, శ్రీ పాల్, పులి వెంకన్న పాల్గొన్నారు.

మండల పార్టీ అధ్యక్షునిగా శాఖమూరి హరిబాబు



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ఖానాపురం పరిధిలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాను సారంగా మండల పార్టీ అధ్యక్షునిగా శాఖమూరి హరిబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చింది సోనియాగాంధీ, ఖానాపురం మండలాన్ని అభివృద్ధి పరిచే విధంగా ముందుండి నా వంతు కర్తవ్యం నెరవేస్తానని అన్నారు. సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందని, తెలంగాణను అభివృద్ధి పరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు తోడు ఉంటుందన్నారు. నా మీద నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని పగిడిపల్లి శివారు బాబోజీ తండాలో ఇటీవల ధరంసోత్ నరేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ మెరుగు సత్యనారాయణ గౌడ్, మండల భాద్యులు మాచర్ల వెంకన్న, బిక్కు నాయక్, జగదీశ్ పాల్గొన్నారు.

రామచంద్రనాయక్ పరామర్శ...



మండలంలోని మంగోళీగూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రామచంద్రనాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. గ్రానైట్ క్వారీ, లారీ ఓనర్ ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలన్నారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదాం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గేదె దూడలని చంపి తింటున్న హైనా



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆలింపు గ్రామంలో రాత్రి సమయంలో రెండు హైనాలు తిరుగుతూ బావుల వద్ద గేదెల దూడల పై దాడి చేసి చంపి తింటున్నాయి. ఇప్పటివరకు గత నెల రోజుల నుండి పది, పదిహేను లేగ దూడలను చంపి తిన్నాయని గ్రామస్తులు తెలిపారు. పొద్దటి పూట పాలు పితకడానికి ఒంటరిగా భావి వద్దకు వెళ్లినటువంటి రైతులను కూడా భయభ్రాంతులను గూర్చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ఆలింపూర్ గ్రామ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్ అన్నారు.

ప్రమాదవశాత్తూ యువకుడు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన బండి సందీప్(22) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పూర్తి వివరాలు సందీప్ పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామానికి వెళ్లి వస్తున్న క్రమంలో మరో ద్విచక్ర వాహనం గడ్డపార తండా సమీపంలో ఢీ కొనడంతో ఈ ప్రమాదంలో సందీప్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురైన సందీప్ సమాచారాన్ని స్థానికులు తండ్రి సంపత్‌కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న బంధువులు చికిత్స నిమిత్తం వరంగల్‌కు సందీప్‌ను తరలించారు. అక్కడ వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందు సందీప్ రాత్రి మృతి చెందినట్లుగా సందీప్ తండ్రి తెలిపారు. తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన వెంకన్న అనే వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై డి.దేవేందర్ తెలిపారు.

15న సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంతో పాటు శివునిపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా స్పోర్ట్స్ అండ్ కల్చర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 15న ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షులు కిషన్‌రాజు, కార్యదర్శి పెసరు సారయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది సంక్రాంతి సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అంజయ్య, గౌరవ సలహాదారులు ఎండి ఖామోహినుద్దీన్, యంజాల ప్రభాకర్, ఉపేందర్, ఉపాధ్యక్షులు గన్ను కార్తీక్, గోలి రాజశేఖర్, కోశాధికారి గట్టు రమేష్, సహాయ కార్యదర్శిలు ఎండి.యాకూబ్ పాషా, శేఖర్, మల్లేశం, రమేష్, బంగ్లా శ్రీనివాస్, ఎండి పాషా, గట్టు కోటి, శ్రీకాంత్, కూరెళ్లి భాను, పాల్గొన్నారు.

జీపు యాత్రకు ఘన స్వాగతం





నవతెలంగాణ-మట్టేవాడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్‌ఆధ్వర్యంలో ఈనెల మూడవ తేదీన ప్రారంభమైన రవాణా రంగా కార్మికుల సంఘర్ష యాత్రలో భాగంగా జీపు యాత్ర ఆదివారం వరంగల్ నగరంలోని రంగశాయిపేట ఏరియాకు చేరుకుంది. ఈ ఈ సందర్భంగా రంగశాయిపేట సుందరయ్య ఆటో అడ్డా కార్మికులు యాత్రను ఘనంగా స్వాగతం పలికారు. ఈ యాత్రలో భాగంగా విచ్చేసిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్.వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుప్పాల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 20 లక్షల మందికిపైగా కార్మికులు రవాణా రంగంలో కార్మికులు పనిచేస్తున్నారు. ప్రధానంగా ఆటో టాక్సీ గూడ్స్ రవాణా స్కూల్ బస్సుల వంటి వాటిలో పనిచేస్తున్నారని, ఉన్నత చదువులు చదివి కష్టమైన పరిస్థితులలో ఏ దిక్కు లేక ఈ రవాణా రంగంలో స్వయం ఉపాధిని పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. అలాంటి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తూ ఈ రంగంలో బ్రతకడం కష్టంగా మారుతుందన్నారు. రవాణా రంగం కార్మికుల పరిస్థితులలో మార్పులు చేయాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పెంచిన ఫైన్లను తగ్గించాలని, అనువైన స్థలాలలో అడ్డాలను ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రవాణా రంగా కార్మికుల సంఘర్షయాత్రను తెలంగాణ రాష్ట్రమంతా తెలంగాణ పబ్లిక్ మరియు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఒక జిల్లా కేంద్రం నుండి మరో జిల్లా కేంద్రం వరకు చేరుకునే దారులలో ఉన్న మున్సిపాలిటీలలో ఉన్న అడ్డాలను మరియు ఆర్టీసీ డిపోల వద్ద నిర్ణయిస్తున్నామని, 12 లక్షల మందికి పైగా పనిచేస్తున్న ఈ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, వీరు చిన్న చిన్న ప్రమాదం జరిగిన గాయపడినా అంగవైకల్య, అనారోగ్య పాలైన ఎటువంటి సహాయం అందడం లేదని, ఆ సమయంలో పని ఉండదు... ఆదాయం ఉండదు... కానీ ఖర్చులు మాత్రం అధికంగా ఉంటాయి. ప్రైవేట్ అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పులు తీర్చలేక జీవితకాలమంతా ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులను పడుతున్నారని అన్నారు. ఆల్ ఇండియా కమిటీ 2006 అప్పటి ప్రధానికి ఇచ్చిన వినతి పత్రం ప్రభుత్వానికి నివేదిస్తూ దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఒక కార్మికుడికి పని చేస్తున్న చోట ఆ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని, ఇందుకు నిధులను అమలు చేయాలని పదేపదే ప్రభుత్వాలకు సిఫార్సు చేసిన ఇందుకు అవసరమైన నిధులను ఎలా సమీకరించవచ్చో ప్రభుత్వాలను మనమే సూచించినా గత 15 సంవత్సరాలు గడిచిన నివేదిక అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్కన ఉన్న కేరళ రాష్ట్రంలో ఏర్పడ్డ వామపక్ష ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందని, తెలంగాణలో కూడా ఆ తరహా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో ఉన్న అనేక రంగాల ట్రాన్స్పోర్ట్ కార్మికులను సమీక్షించి ఉద్యమాలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావుల రమేష్, ఎండి మహబూబ్ పాషా, సుందరయ్య ఆటో యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల అనీల్, కార్యదర్శి పొన్నం బాబురావు,కోశాధికారి ప్రభాకర్,సీఐటీయూ ఏరియా కమిటీ కన్వీనర్ గణేపాక ఓదెలు, గజ్జ చందుదాసు, రాజరాపు పెద్దరాజు, ప్రకాష్, గోశ్లేనా సంపత్ బొంత సంపత్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి రామ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాలు













నవతెలంగాణ-రాయపర్తి

దాదాపు 20 సంవత్సరాల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదివారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరెసుకొని పంచుకున్నారు. దీంతో రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాల అవరణం ఆనందపరవశంతో నిండింది. పాఠశాలలో 2002 - 2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబసభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బి తబ్బిపోయారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించి గ్రూప్ పొటోలు దిగి కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రఘునందన్ రెడ్డి, రాంనర్సయ్య, కష్ణమూర్తి, ఉపేందర్ రెడ్డి, భాస్కర్ రావు, వెంకటరత్నమాచార్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐత శ్రీనివాస్, గారె రఘుపతి, సుమన్, బొమ్మెర నవీన్, అనిల్, గారె మహేందర్, శ్యామ్, అశోక్, రాజు, కుమార్, స్రవంతి, శిరీష, ఉమ, రజిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : తొర్రూరులో 23 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి సందడి చేశారు. మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న1999-2000 సంవత్సరం టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం డివిజన్ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ తొర్రూరులో ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బివి రావు మాట్లాడుతూ చదివిన పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థులు కషి చేయాలని కోరారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఎదిగేందుకు కషి చేయాలని కోరారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి మంచి గుర్తింపును తీసుకురావాలని పిలుపునిచ్చారు.అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు రామిరెడ్డి, సోమిరెడ్డి,సంజీవ్ రెడ్డి,లచ్చి రెడ్డి, సోమయ్య, రాజబాబు, ప్రస్తుత పాఠశాల హెచ్‌ఎం బివి.రావులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సలామ్, రమేష్, మల్లేష్, రచ్చ శ్రీను, సలామ్ పాషా, గుగులోతు రవీందర్, జె.స్వామి నాయక్, అలీ సాహెబ్, ఎడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : 1976, 1977వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన ఘనంగా నిర్వహించినట్లు పూర్వవిద్యార్థి ఆరిశ్రామిక వ్యాపారవేత్త వేముల బాబ్జి ప్రస్తుత గ్రంథాలయ జిల్లా అధికారి గుడి నవీన్ రావు ప్రస్తుత పిఏసిఎస్ చైర్మన్ చైర్మన్ కాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో 1976-77వ పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు ఆనాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటూ నీటి రోజులను అధిగమిస్తూ సమస్యను ఎదుర్కొంటూ సమాజానికి సేవ చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కర పరిపూర్ణ చారి, నాగయ్య, కరుణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978 - 79 మధ్య 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా అక్షర గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు దేశ విదేశాలలోను, ప్రభుత్వ, ప్రయివేట్ స్వయం ఉపాధి రంగంలో స్థిరపడిన వారు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దాదాపు 43 ఏళ్ళ తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం వారంతా ఏర్పాటు చేసుకున్నారు.నాటి చదువులమ్మ ఒడిలో నేడు గుర్తుకొస్తున్నాయి.అంటూ గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. క్లాస్ మేట్స్, బెంచ్‌మేట్స్‌లతో ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.ఆనాటి విద్యార్థులకు చదువు చెప్పిన అప్పటి గురువులు మర్రి గోపాల్ రెడ్డి, బిల్లా సోమి రెడ్డి, వి.వెంకట్ రెడ్డి, ఈదునూరి చంద్రారెడ్డి, యమ రామచంద్రయ్య సన్మానం చేసి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచి హోదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు. పూర్వ విద్యార్థులు గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు అప్పిడి చంద్రారెడ్డి,బుక్క లక్ష్మయ్య, రాంరెడ్డి,గజ్జి లక్ష్మయ్య, మరాటి కష్ణమూర్తి,ఉప్పల్ రెడ్డి తీగల లక్ష్మయ్య, బిళ్ళ సోంరెడ్డి, జబ్బార్ తదితర పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ : విద్యార్థి దశలోని బాల్య స్మతిలో మరువలేవని పలువురు గత స్మతులను వెళ్లవేసుకున్నారు.గవర్నమెంట్ ఎయిడెడ్ ఏబీవీ హై స్కూల్ 1980-81 బ్యాచ్ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గతంలో జరిగిన సంఘటన స్మరించుకొని ఆనందం పొందినారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు రావడం గొప్ప విశేషమని స్కూల్ సెక్రెటరీ కరస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శోభ, కిరణ్ పూర్వ హెచ్ఎం వేణు మాధవ్, పూర్వ ఉపాధ్యాయులు సోమయ్య, ఆర్గనైజర్స్ గోపిశెట్టి శ్రీనివాసులు, బుస్సా లింగం, ఎర్రం సత్యనారాయణ, పబ్బ విజయ్, సాదిక్, థామస్, పత్తి యాదిగిరి, చంద్రమౌళి, మాధవి, ఉదయ శ్రీ, స్వరూప, విజయలక్ష్మి, వాణి. పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : మండలంలోని ఖిలాషాపురం జడ్పీ హైస్కూల్లో రెండు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యనభ్యసించిన 2001-2002 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన రాందాస్ శారదా చంద్రమోహన్, కొరయ్య దివాకర్, పరమహాత్మ హిమావతి నాగుర్ల నరసయ్యలను వారు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారి మనో భావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుసుంబాయి తండా సర్పంచ్ దారావత్ రమేష్ నాయక్ పాగల శివ సాయి ప్రసాద్ ఏలేటి రంజిత్ రెడ్డి, సాయి శివప్రసాద్, రాజు, ధనుంజయ్, అశోక్, మధు, వాసవి, శ్రావణి ,హేమలత అనిత, రంజిత భాగ్యలక్ష్మి కల్పనా సబితా రాధికా వాణిశ్రీ మీసాల వీరన్న, సట్ల తిరుపతి, కరుణాకర్, శివరాతి రాజు, ముప్పిడి రాజు, పెంతలా రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఏఐడీఏ సమావేశానికి హాజరైన ట్రైసిటీస్ డిస్ట్రిబ్యూటర్స్

నవతెంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

ఈరోజు 08/01/2023 (ఆదివారం) హైద్రాబాద్‌లో జరిగిన ఎఫ్ఏఐడీఏ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సమావేశానికి ట్రై సిటీస్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులు, మన డిస్ట్రిబ్యూటర్లకు సంబంధించిన కష్టాలు, నష్టాలు,ఇబ్బందుల గురించి చర్చించడం జరిగింది. మనందరం ఐకమత్యంగా ఉంటే ఈ సమస్యలను సులువుగా అధిగమించవచ్చునని సభ్యులంతా ఏకగ్రీవంగా పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు యాదా స్వామి గారు, కార్యదర్శులు గుండా ప్రశాంత్ బాబు,పెరుకారి శ్రీధర్ రావు, గుండా రవీందర్, వేముల రాజేశ్వర్ రావు, గుండా శివకుమార్, శ్రీపాల్ రెడ్డి, సురేష్ తదితరులు పాలుగోన్నారు.





రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టిఎస్ యూటీఎఫ్ డోర్నకల్

నవతెలంగాణ-డోర్నకల్

ఈ నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర టియస్ యుటిఎఫ్ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ డోర్నకల్ మండల కేంద్రంలోని జెడ్‌పిఎస్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మరియమాణిక్యం చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ చేస్తున్న పోరాటాలు అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సోమనబోయిన శ్రీనివాస్, సంగయ్య, డోర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఉద్యోగుల కుటుంబాలకు శాపంగా మారిన సిపియస్ విధానాలకు వ్యతిరేకంగా యుటిఎఫ్ పోరాడుతున్నదని, ఈ మహా సభలలో నిర్దిష్ట పోరాట కార్యక్రమాలను రూపొందించనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దేవేందర్, అమీనా, దేవుల, మధు తదితరులు పాల్గొన్నారు.

సొంత అవసరాలకు జీపీ ట్రాక్టర్..!



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామ పంచాయతీ అవసరాలకు వాడాల్సిన ట్రాక్టర్‌ను మండలంలో ఓ ప్రజాప్రతినిధి తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. అవుతాపురం గ్రామ పంచాయతీకి గతంలో రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్ మంజూరు చేసింది. ఆదివారం గ్రామ పంచాయతీ సిబ్బంది సోమన్న జీపీ ట్రాక్టర్‌లో స్థానిక ప్రజాప్రతినిధి పొలం పనులకు వినియోగించాడు. తన పొలం వద్దకు పిండి బస్తాలు, కూలీలను జీపీ ట్రాక్టర్‌లో తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎంపీడీఓ వేణు గోపాల్ రెడ్డిని వివరణ కోరగా... జీపీ ట్రాక్టర్‌ను గ్రామంలో సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశ్రేయస్సే జనసేన నినాదం

నియోజకవర్గ కో ఆర్డినేటర్ గాదె పథ్వి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజాశ్రేయస్సే జనసేన నినాదమని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గాదె పృథ్వి అన్నారు. ఆదివారం మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన కార్యకర్తలతో కలిసి పూలమాల వేశారు. అనంతరం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నందు పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు.విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజాశ్రేయస్సు కోరుకుంటుందని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పట్ల పోరాటం చేస్తుందని తెలిపారు. మండలంలోని నెలపోగుల విద్యార్థులు బస్సు రవాణా సౌకర్యం కోసం ఇబ్బందుల పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి జనసేన కృషి చేస్తుందన్నారు. జనసైనికులు ప్రజల వెంట ఉండాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పాలకులు వైఖరి పట్ల ప్రజలు విస్తుచెందారని పేర్కొన్నారు. నియోజకవర్గం మార్పు చెందాలంటే పాలకులు మారాలన్నారు.ప్రజా సమస్యల మీద పోరాడుతున్న జనసేన పార్టీని నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భైరపాక కపానంద్, గణేష్,చుక్క నవీన్, మహమ్మద్ రజాక్, పవన్, సాయి, వినయ్, రేవంత్, క్రాంతి, దుర్గాప్రసాద్, అభిరామ్, బోట్ల మధు తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర ఐదవ మహాసభలను జయప్రదం చేయండి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలో జనవరి 13, 14 తేదీలలో నిర్వహించబడుతున్నాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక హై స్కూల్ ఆవరణలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించబడుతుంది అని తెలిపారు. విద్యా సదస్సుకు మహాసభలకు ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని, మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో మెరుగైన సౌకర్యాలు ఏర్పడతాయని, ఆశించిన సాకారం కాలేదని, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని, అన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మహాసభల్లో తీర్మానించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభ ను తొర్రూరు డివిజన్ నుంచి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఫ్ జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, జిల్లా కార్యదర్శులు బిక్షపతి,వెంకన్న నాయకులు రమేష్, యాకూబ్, వంశీ, పార్వతి, అజయ్, లింగరాజు, వర కుమార్, రాయలు, నరసింహస్వామి, రాజన్న, వెంకటేశ్వర్లు, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో మహబూబాబాద్‌కు తృతీయ స్థానం

నవతెలంగా-కేసముద్రంరూరల్

రాష్ట్రస్థాయి అసోసియేషన్ ఐదవ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించినట్లు నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డి, కార్యదర్శి తుమ్మ సురేష్ తెలిపారు. ఖమ్మంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 5వ నెట్ బాల్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు తతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా కేసముద్రం మండలం అమీనపురానికి చెందిన జన్ను హరీష్, కోచ్ గా తుమ్మ సురేష్ వ్యవహరించినట్లు తెలిపారు. ఇదే జట్టు నుంచి వచ్చే నెలలో మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి నెట్ బాల్ క్రీడలకు ప్రతిభకనబర్చిన ముగ్గురు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు వారు వివరించారు. నెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వారు అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం ప్రీమియం లీగ్ వారు ప్రతి ఏటా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నేడు కేసాముద్రం స్టేషన్ ఉప్పెరపల్లి రోడ్డు లోని మైదానం లో ఘనంగా ప్రారంభం అయ్యాయి, ఈ క్రీడలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 30,116 ను డాక్టర్ మురళి నాయక్ అందచేస్తారు. ద్వితీయ బహుమతిగా 20,116 ను డాక్టర్ రమ- నాగేశ్వర్ రావు అందచేయనున్నారు, ఈ క్రీడలకు కావాల్సిన జెర్సీలను ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా శోబన్ బాబు అందిస్తున్నారు. వారికి కేపీఎల్ ఆర్గనైజర్స్ ప్రత్యేక ధ్యవాదాలు తెలిపారు, నేటి ప్రారంభ కార్యక్రమం లో దన్నసరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీ అల్లం నాగేశ్వర్ రావు, ఇంటికన్నే సర్పంచ్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు హరి నాయక్, బీర్రు వెంకన్న, మహమ్మద్ రఫీ, కేపీఎల్ ఆర్గనైజర్స్ అల్లం గణేష్, తోట అఖిల్, భూక్యా అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించాలి

డీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు ఇప్ప రాంరెడ్డి



నవతెలంగాణ-జనగామ

"కులం, మతం పేర కొనసాగుతున్న తప్పుడు విధానాలను అరికట్టాలంటె సమాజంలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని" డిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ సెల్ సభ్యులు ఇప్ప రాంరెడ్డి అన్నారు.డిటిఎఫ్ 2023 సంవత్సరపు డైరీ, క్యాలెండర్ లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనగామలో ఉపాధ్యాయుల మధ్య విద్యార్థి నాయకులు రాగల్ల ఉపెందర్ మాదిగ (ఎంఎస్ఎఫ్), ధర్మబిక్షం (ఎస్ఎఫ్ఐ)లతో కలిసి ఆవిష్కరించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిపై జరిగిన దాడిని డిటిఎఫ్ జనగామ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కుల మత పరమైన మనోభావాల పేరుతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 (ఎ) ద్వార సంక్రమించే శాస్త్రీయ ధృక్పథం పెంపొందించే అవకాశాలను అడ్డుకునే చర్యలు సరికాదన్నారు. విద్యార్థి నాయకులు రాగళ్ళ ఉపేందర్ మరియు ధర్మ భిక్షం మాట్లాడుతూ వత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత కలిగిన డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. డిటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు కామన్ స్కూల్ విధానం కొరకు ఉద్యమిస్తుందని, ఆ కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేసి సమాజంలోని బడుగు బలహీన వర్గాల పిల్లలకు సమానమైన, మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ బోధనాభ్యసన కార్యక్రమాలు సవ్యంగా కొనసాగాలంటె ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులను కేటాయించి మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య, మండలాల బాధ్యులు అంజనేయులు, నాగేందర్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, అప్సర్, కిషన్ మరియు యంఆర్‌పియస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

కారోబార్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు రాము



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీ కారోబార్ల సంఘం సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ఆదివారం కరోబార్లు వారి సమస్యల సాధన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తో కలిసి ఆయన మాట్లాడుతూ కరోబార్లను ఉద్యోగ భద్రత కల్పించి వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలలో అవకాశం కల్పించాలని అన్నారు కారోబార్లకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం గుర్తించి ఎమ్మటే పరిష్కరించే మార్గాన్ని తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రవి రమేష్ రాములు శ్రీనివాసు రెడ్యా త్రలు పాల్గొన్నారు

సోషల్ ఫోరమ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక





నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా సోషల్ ఫోరమ్ నూతన కార్యవర్గ ఎన్నికలు వరంగల్‌లోని ట్రైబల్ గురుకులం పాఠశాలలో ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో వరంగల్ జిల్లా సోషల్ ఫోరం నూతన అధ్యక్షులుగా తాటి పాముల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి రవి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గఫార్, ఉపాధక్షులుగా ఎం. బిక్షపతి, మహిళా ఉపాధ్యక్షురాలిగా సునీత, ముఖ్య సలహాదారుగా ఆడెపు రవీందర్, సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీనివాస్లు, అశోక్, కోశాధికారిగా ఆకుంచ రవికుమార్, సహాయ కార్యదర్శులుగా సంపత్, రవీందర్, ఆర్గనైజర్లులుగా మంగ రాజున్న, విశ్వనాథం, జ్యోతి, హరిలాల్, రఘుపతి, బాలరాజు, శ్రీధర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వరంగల్ జిల్లా సోషల్ ఫోరం నూతన పంథాలో నడిపిస్తానని, భవిష్యత్తులో వినూతనమైన కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సోషల్‌పై అభిరుచిని పెంచే విధంగా కృషి చేస్తానని నూతన అధ్యక్షులు తోటిపాముల రమేష్ పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలో మన ఊరు మన బడిలో నూతనంగ నిర్మిస్తున్న భవనాలలో నాణ్యత లోపంలో నిర్మిస్తున్నారని, ఆ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ములుగు మండలం లో కాసిందేవి పేట పాఠశాలలో పునాదులు బలంగా లేక నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని, భవిష్యత్తులో రెండో ఫ్లోర్ కు నిర్మించే అవకాశం ఉన్న ఆలా చేయడం వల్ల క్రుంగి పోయే అవకాశం ఉంటుందన్నారు. అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కు అయి నాణ్యత లేకుండా ఇష్టనుసారంగా నిర్మిస్తున్నారని, నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారనీ సంబంధిత అధికారులు సంప్రదించగా పునాదులు న్యానత వుండాలనీ కాసిందేవిపేటలో గ్రామంలో జరుగుతున్న పనికి నాణ్యతలో చాల తేడా ఉందని అన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఊరు మన బడి నాణ్యత నిర్మాణం పనులు జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్రమేష్, రవితేజ, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

హేమాచలంలో కలెక్టర్ దంపతుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామిని జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య దంపతులు కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్ బ్రుందానికి దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చింతామణి సెలయేరు దర్శనానంతరం కలెక్టర్ దంపతులు గర్భాలయంలో స్వామి వారికి తిల తైలాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు కలెక్టర్ కుటుంబ సభ్యులకు ఆలయ చరిత్ర స్వామి వారి విశిష్టత ప్రత్యేకతలు వివరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. తహసీల్దార్ వై.శ్రీనివాసులు, ఆర్ఐ కుమారస్వామి, పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, అర్చకులు రాఘవాచార్యులు, ముక్కాలమ రాజశేఖర్ శర్మ, వెంకటనారాయణ శర్మ పవన్ కుమారచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

ఆర్యవైశ్య మహాసభ 2023 సంవత్సర నూతన క్యాలండర్ ను ములుగు జిల్లా అధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఆదివారం మండలంలోని కమలాపురంలో వర్కింగ్ ప్రసిడెంట్ సిద్దంశెట్టి లక్ష్మణరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల కష్ణమూర్తి, సిద్దంశెట్టి కనకరావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై క్యాలండర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహాసభ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్, డైరీలను ఆవిష్కరిస్తూ సంఘ సభ్యులకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. సభ్యులు సంఘం అభివద్ధికి కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి పడమడింటి సత్యనారాయణ గుప్తా, అనంతుల రవిగుప్తా, పిల్లలమారి సుధాకర్, సింగిరికొండ శ్రీనివాస్, తాటిపెల్లి రాజేందర్, చిదిరాల సతీష్, తొడుపునూరి వెంకటేశ్వర్లు, సిద్దంశెట్టి ఆనందంలు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా అంబాల ఆనంద్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా అంబాల ఆనందును ఎంపిక చేసినట్లు, రాష్ట్ర అధ్యక్షులు పోతరాజులాల్లయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జన్ను నరసయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముగంటి దయాకర్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు తూముల సదానందం లు తెలిపారు. ఆనందును హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ, నా పై ఉన్న నమ్మకంతోని ఈ పదవి నాకు ఇచ్చినందుకు జై భీములు తెలిపారు. ఆయన ఎంపిక పట్ల మేకల చేరాలు, అంబాల కుమార్, తాళ్లపల్లి అశోక్ హర్షం వ్యక్తం చేశారు.

ఇనుగాలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ దామెర

ఆదివారం దామెర మండలంలో ఇటీవల నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నెం ప్రకాశ్ రెడ్డి పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఇనుగాల వెంకటరామిరెడ్డిని హనుమకొండలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని, గెలుపే లక్ష్యంగా అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్. శనిగరపు సుధాకర్ దురిశెట్టి బిక్షపతి .పోచయ్య. దుబాసి రాజేందర్ కిన్నెర కోటి. నల్ల రాజు. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ - శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బాసాని సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతని కుమారుడు వేణుగోపాల్ తో పాటు 2000- 21 లో పదవ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు విషయం తెలుసుకొని పదివేల నగదు జమ చేశారు. ఆదివారం వేణుగోపాల్ ఇంటికి చేరుకొని సమ్మయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్ననాటి మిత్రుడికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, పదివేల నగదు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బత్తుల శ్రీధర్, కార్తీక్, కోట కిషన్, గట్టు శ్రీను, బాసని రమేష్, కరీం పాషా, రంజిత్, శ్రీకాంత్, రాజకుమార్, మహేందర్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో ఏకశిలా ఉపాధ్యాయుడు

నవతెలంగాణ -హనుమకొండ

పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లైబ్రరీ ఆడిటోరియంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిట్నెస్ ఇండియా సహకారంతో ఈనెల 7,8 వ తేదీలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నిర్వహించే రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిట్నెస్ స్పోర్ట్స్ సైన్స్ 2022 అనే విషయంలో వరంగల్ ఏకశిల విద్యాసంస్థలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు అజ్మీర రవి ఎంపికయ్యాడు. ఈ అంతర్జాతీయ సదస్సులో స్పోర్ట్స్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ విసి ఎల్. బి రాథోడ్ మలేషియా, లక్నో, సౌదీ అరేబియా ఢిల్లీ, కర్ణాటక,ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఆదివారం అజ్మీరా రవిని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అభినందించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హసన్‌పర్తి మండలంలోని నిరూప్‌నగర్ పాఠశాలకు చెందిన ఎ.శోభారాణి, దేవన్నపేటకు చెందిన ఆర్.సురేఖలకు సావిత్రిబాయి పూలే అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ హసన్‌పర్తి మండల పక్షాన మండల శాఖ అధ్యక్షురాలు రమాదేవి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నరేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలివెళ్లిన వ్యకాస నాయకులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం నుండి హైదరాబాద్‌లో జరిగే ప్రజాసంఘాల సదస్సుకు వ్యవసాయకార్మిక సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు ఆధ్వర్యంలో ఎల్కతుర్తి, వేలేరు, హసన్‌పర్తి నుండి బయలుదేరిన వాహనాలకు హసన్‌పర్తి ఎస్వీఆర్ ఫంక్షన్ హల్ దగ్గర జెండా ఊపి ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆయా మండల అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు వేల్పుల రవి, ఈర్ల సురేందర్, జనగం వెంకటేశ్వర్లు, జనగాని శ్రీనివాస్, దుబాసి బాబు, లొకిని శ్రీనివాస్, అజ్మీరా బిక్షపతి, యూర ధర్మారెడ్డి, సింగిరెడ్డి కుమార్, దేవర లత, తూర్పటి శ్రీనివాస్, తదితరులు తరలివెళ్లారు.

మల్లంపల్లి మండలం ఏర్పాటు పై రాజకీయమా ?

- ఉద్యమాలను అణిచివేత కుట్రలో భాగమా!
- మండల సాధన సమితి నాయకులు

నవతెలంగాణ- ములుగు

అంచనాలు లేని గ్రామాలు మండలంగా ఏర్పడుతుంటే మండల హామీ పై గెలిచిన మా నాయకులు మాత్రం ఉద్యమాలను అణిచివేసే కుట్ర లతోనే పబ్బం గడుపుతున్నారని, చిత్తశుద్ధి లేని స్థానిక నాయకుల రాజకీయ స్వార్థంతోనే మండలం ఏర్పాటు ఆలస్యమవుతుందని మల్లంపల్లి మండల సాధన సమితి ఆదివారం ఆవేదన వ్యక్తం చేసింది. మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం మల్లంపల్లి మండల సాధన సమితి చేస్తున్న ఉద్యమ కార్యచరణలో భాగంగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షలతో పాటు అనేక కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు చేశామన్నారు. ఉన్నత స్థాయి మంత్రులు, అధికార సంబంధిత ఎమ్మెల్యేలను కలిసి విన్నవించామన్నారు. డాక్యుమెంట్ ద్వారా వినతి పత్రాన్ని మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌కు అందించామన్నారు. సానుకూల స్పందనకు తమ ఉద్యమ కార్యచరణ తాత్కాలికంగా నిలుపుదల చేశామన్నారు. నాలుగేండ్లు గడిచినా మండలం ఏర్పాటు చేయడం లేదన్నారు. మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు నాయకులు గోల్కొండ రాజు కానుగంటి సతీష్ పోనుగంటి రవి ఎడ్ల అనిల్ రెడ్డి కుక్కల సంపత్ చందా రాము , మొహ్మద్ బాబుల్,



బక్కీ నాగరాజు , నాయకుల ప్రభాకర్, చెన్నబోయిన మహేందర్, బక్కి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మరో ఉద్యమం తప్పదు

జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అన్న తిరుపతి

మల్లంపల్లి లక్ష్మీదేవి రాజుపేట గ్రామాలను మండలాలు చేయాల్సిందేనని వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అన్న తిరుపతి ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని అర్హతలు ఉన్న కూడా మండలాలు చేయకపోవడం అధికార పార్టీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. పక్క జిల్లాలలో గోరి కొత్తపల్లి గ్రామాన్ని మండలం చేస్తే మన నాయకులు ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు. సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జెడ్పిటిసిలు రాజనామాలు చేసి మండలాల గురించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. లేదంటే త్వరలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాదర్,ములుగు మండల అధ్యక్షుడు కొండ బోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్, నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మండలం గా ఏర్పాటు చేయాలి

జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ మల్లంపల్లి మండలం ములుగు జిల్లాతో పాటుగా 2018 నవంబర్ 30 న ములుగు ఎన్నికల ప్రచారం వచ్చిన కేసీఆర్ మల్లంపల్లి మండలం చేస్తామని హామీ ఇచ్చినారనీ, ఇచ్చినామీని తుంగలో తొక్కి హామీలేని గోరుకొత్తి పల్లి నీ మండలం చేసిన కెసిఆర్ కు మల్లంపల్లి మండలం గుర్తుకురావాలి కదా అని ప్రశ్నించారు. త్వరలో జరగబోయే ఎన్నికల లోపు మండలం చేయకపోతే ఉద్యమ పోరాట ఫలితంగా తప్పకుండా సాధిస్తామని జేఏసీ చైర్మన్ ఆయన అన్నారు. గతంలో కూడా 13 మండలాలు ప్రకటించిన కేసీఆర్ అప్పుడు కూడా మల్లంపల్లి మండలం మరిచి పోయినారనీ, కెసిఆర్ ఇచ్చిన హామీ మర్చిపోతారా మా సత్తా ఏమిటో ఎన్నికలలో నిరూపించుకుంటాం అని అన్నారు. ఇప్పటికైనా ఉద్యమ పోరాటం ఉదతం కాకముందే మల్లంపల్లి మండలం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం మల్లంపల్లి మండలం చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.

వయో పరిమితిని పెంచాలి : సంకెపల్లి శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జేఎల్ నోటిఫికేషన్‌లో ఇచ్చిన వయోపరిమితిని 52ఎండ్లకు పెంచాలని తెలంగాణ (కాకతీయ)రాష్ట్ర ప్రైవేట్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో జరిగిన టీపీసీఎల్ఏ జిల్లా కమిటీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 25 సంవత్సరాల నుండి మెగాస్థాయి జూనియర్ కాలేజి లెక్చరర్స్ నోటిఫికేషన్ విడుదల కానందున అభ్యర్థుల వయోపరిమితి దాటి అర్హతను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరు ప్రైవేట్ కాలేజ్‌లలో పని చేస్తు ఇంటర్మీడియేట్, ఎంసెట్, ఐఐటి, నీట్ లాంటి ప్రవేశ పరీక్షలలో కోచింగ్ ఇస్తు ప్రతిభా పాటవాలు కలిగి ఉన్నారని కాబట్టి వారిని ప్రభుత్వ రంగంలో ప్రవేశించే అవకాశం కల్పిస్తే ప్రభుత్వం ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ప్రభుత్వ రంగంలో ఇంటర్మీడియేట్ విద్యా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ కేటగిరిలలో సుమారు ఒక లక్ష మంది నిరుద్యోగ



యువత వయో పరిమితి 52సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల కు న్యాయం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, కె.చంద్రశేఖరరావు కు ఫాక్స్, మేయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. టీపీసీఎల్ఏ హన్మ కొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎస్.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.కుమార్, పట్టణ కమిటీ అధ్యక్షుడు సర్దార్ జ్యోతిసింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్.సుదర్శన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేల్పుల నాగశ్యామ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వి.రాజేంద్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్, శివ కుమార్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి 2005 -07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అల్లూరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ హంటర్ రోడ్ 2005 -07 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అల్లూరి విద్యాసంస్థ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పూర్వ అనుభవాలను , జీవిత అనుభవాలను, వారివిజయాలను ఒకరికొకరు ఆత్మీయతతో పంచుకొన్నారు. సమ్మేళనానికి 2005 -07 బోధన బోధనేతర సిబ్బందిని ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో నేటి విద్యసంస్థ సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి పరపతి సంఘం అధ్యక్షుడిగా రేవూరి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు గ్రామ రెడ్డి పరపతి సంఘం అధ్యక్షుడిగా రేవూరి ప్రభాకర్ రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.ఆదివారం రెడ్డి సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడి కోసం రేవూరి ప్రభాకర్ రెడ్డి,రేవూరి సంపత్ రెడ్డిలు పోటిపడ్డారు.మొత్తం ఓటర్లు266 ఉండగా అందులో 213 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. రేవూరి ప్రభాకర్ రెడ్డికి 133 ఓట్లు పోలుకాగా..తన సమీప ప్రత్యర్థి రేవూరి సంపత్ రెడ్డికి 80 ఓట్లు పోలైనవి.రేవూరి ప్రభాకర్ రెడ్డి 53 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. దీంతో సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం సంక్షేమం కోసం



తన వంతు కషి చేస్తానన్నారు. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఎలక్షన్ కమిటీ సభ్యులు రేవూరి సుధాకర్ రెడ్డి,లేతాకుల సంజీవరెడ్డి,కరివేద మహేందర్ రెడ్డి, వంగాల బుచ్చిరెడ్డి, మండల తిరుపతిరెడ్డి, జున్నుతుల ఆదిరెడ్డి, బోలోడ్ల మాల్లారెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి,రేవూరి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

భూకబ్జాలను అరికట్టండి : ప్రజా సంఘాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



చందుపట్ల శరత్‌రెడ్డి భూకబ్జాలను అరికట్టాలని ప్రజా సంఘాల నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఏలేందర్ భూ బాధి తులతో కలిసి కబ్జాకు గురైన భూమిని సందర్శించి మాట్లాడారు. మండలంలోని భీమారం రెవన్యూ శివారు సర్వే నెంబర్ 72/ఏ, 74ఏ, 74/బీలో ఇంద్రాక్షి బసవయ్యకి 1-20 ఎకరం భూమి ఉందన్నారు. దీనికి వారసుడైన ఇంద్రక్ష రమేష్ ఎటు వంటి విక్రయాలు జరుపకున్న, అక్రమంగా చందు పట్ల శరత్ రెడ్డి తన పలుకుబడిని, అధికార బలాన్ని ఉపయోగించి, ఇట్టి భూమిని నాన్ లేఔట్ కింద రిజిస్ట్రేషన్లు చేపించడం జరిగిందన్నారు. రమేష్ భూమిని అక్రమంగా కాజేసిన శరత్ రెడ్డిపై చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సంబందిత జిల్లా కలెక్టర్, హసన్‌పర్తి తహసీల్దార్‌లు స్పందించి, భూ కబ్జాదారుడైన శరత్ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బాధిత కుటుంబ సభ్యుల వెంట ప్రజా సంఘాల నాయకులు యాకూబ్, నరేష్, రాజు, చారి తదితరులున్నారు.

10న జబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నిరుద్యోగ యువతకు 10న వరంగల్ ములుగు రోడ్డు ప్రభుత్వ ఐటీఐ క్యా పస్ వద్ద ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహుంచనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి యం.మల్లయ్య తెలిపారు. జియో కంపెనీలో హెూమ్ సేల్స్ ఆఫీసర్,గిగా ఫైబర్ ఇంజనీర్లు,గిగా ఫైబర్ అసోసియేట్ 21 ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్ ఐటీఐ,డిప్లొమా ఉత్తిర్ణులైన 18 నుంచి 30 సంవత్సరాల నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువత సర్టిఫికేట్ తో జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం11లకు జాబ్ మేళా కు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు98488 95937 సంప్రదించాలని డీఈవో మల్లయ్య తెలిపారు.



ఇసుక లారీ బోల్తా...

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని 163 వ జాతీయ రహదారి తాడ్వాయి - పస్రా మధ్యలో ఇసుక లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. రాకపోకలు స్తంభించాయి. జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రానికి వస్తున్న ములుగు జిల్లా వైద్యాధికారి, తాడ్వాయి ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య వెంటనే స్పందించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. అక్కడ ఉండి సొంతగా పోలీసులతో కలిసి రహదారిపై ఉన్న ఇసుకను తీసేసి రోడ్డుపై పడ్డ కర్ర మొద్దులను తీసి పక్కకు వేశారు. దీంతో రాకపోకలు సజావుగా నడిచాయి. అప్పయ్యకు స్థానిక పోలీసులకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

సోషల్ ఆడిట్ గ్రామ సభ

నవతెలంగాణ-దామెర

దామెర మండలం ఒగ్లాపూర్‌లో ఆదివారం సోషల్ ఆడిట్ గ్రామసభ నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద నిర్వహించిన పనులకు సంబంధించిన రెండో విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. 1 నవంబర్ 2020 నుంచి 31 మార్చి 2022 వరకు 23 పనులు 10 సంఘాలు చేపట్టాయి. ఇందులో ఉపాధి హామీ కూలీలకు రూ.27,26,334, సామాగ్రి ఇతర అవసరాలకు రూ.1,14,180 మొత్తం రూ.28,40,514 ఖర్చు చేసినట్టు గుర్తించారు. గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కే శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల శంకర్, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం చిదినేపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా అయన కుటుంబాన్ని పెద్దపెల్లి జెడ్పి చైర్మన్, బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిరుపతి రెడ్డి కుటుంబాన్ని పార్టీ తరుపున అన్ని విధాల ఆదుకుంటామని వారి పిల్లలకు ఉన్నంత చదువు చదివియ్యడానికి గురుకులం పాఠశాలలో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపీటీసీ తోట జనార్ధన్ మహిళ మండల అధ్యక్షురాలు డాక్టర్ సుజాత, స్థానిక సర్పంచి రాజమౌళి, నాయకులు ఊర వెంకటేశ్వరరావు ,భూపల్లి రాజు, సడవలి, జోడు శ్రీనివాస్, అశోక్ ,రాజబాబు, చిరంజీవి , శ్రీ లక్ష్మీ చౌదరి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బహుజన వాద ముసుగులో రాజకీయాలు వద్దు

నవతెలంగాణ మహదేవపూర్

ముక్తీశ్వర ఆలయ చైర్మన్ పదవి దళితులకు ఇవ్వాలని, అణిచివేతకు గురవుతున్న బహుజనులు బడుగు వర్గాల ప్రజల శ్రేయస్సు కోసమే తమ పోరాటమని అధికార పార్టీ నేతల మాటలకే పరిమితం అయి రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు తులసి మహేష్ ఆదివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు,

బహుజన వాదానికి కట్టుబడి ఉన్నామని చెప్పుకుంటున్న అధికారు, పార్టీ నాయకులకు ఎలాంటి చిత్తశుద్ధి ఉన్న కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్ పదవిని దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, బీసీ ఎస్సి ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓట్ల కోసం వాడుకోవడం తప్ప ఎలాంటి అధికారిక పదవుల్లో చోటు కల్పించకపోవడం అధికార పార్టీ నాయకుల బహుజన వాద విధానానికి పూర్తి వ్యతిరేకం అని అన్నారు. ఓట్లు దండుకోవడానికి బహుజన వాద ముసుగులో రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జపం చేస్తూ తిరిగే అధికార పార్టీ నాయకులు కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్ పదవిని దళితులకు కేటాయించి సమాజంలో వారి గౌరవాన్ని మరింత పెంచాలని అన్నారు.



ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా నవతెలంగాణ పత్రిక

- ఎంపీపీ మచ్చా అనసూర్యరవీందర్

నవతెలంగాణ - నడికూడ

ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది నవతెలంగాణ దినపత్రిక అని ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2023 నవ తెలంగాణ క్యాలెండర్‌ను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తిప్పర్తి సాంబశివరెడ్డి, సర్పంచులు ఊర రవీందర్రావు, సాధు నిర్మల సమ్మిరెడ్డి, రావుల సరిత రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతిల చేతుల మీదుగా ఎంపీపీ క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా నవతెలంగాణ దినపత్రిక ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతూ ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక నవ తెలంగాణ అని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో పాడి పంటలు, వ్యాపారాలతో అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు మిత్రులు నారగని రమేష్, గడ్డం బాలరాజు, బొమ్మ అశోక్, జమాలుద్దీన్, బైరి సుధీర్ కుమార్, పంచనేని భాస్కరరావు,తొంబురపు రజనీకాంత్, బెజ్జంకి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుడెప్పాడ్ జంక్షన్‌లో తనిఖీలు

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్రంలో శనివారం అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరగంటలో ఆరు సెంటర్లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడి దొంగల ముఠా వరంగల్ జిల్లా వైపు వచ్చారనే అనుమానంతో సీపీ ఆదేశాల మేరకు ఆదివారం ఏసీపీ శివరామయ్య,ఆత్మకూర్ సీఐ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందం మండలంలోని గుడెప్పాడ్ సెంటర్లో జాతీయ రహదారిపై చెక్ పోస్ట్ నిర్వహించి ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీలు చేశారు. అనంతరం పరకాల ఏసీపీ శివరామయ్య మాట్లాడుతూ చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడే ముఠాను కమిషనరేట్ పోలీసులు గుర్తించి సామాజిక మాధ్యమాలలో విడుదల చేశారని అన్నారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా కనిపిస్తే గుర్తించి వెంటనే డయల్ 100కు గానీ, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సిఐ శ్రీనివాస్, ఎస్సై వీరభద్రం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి

నవతెలంగాణ కాజీపేట

ఇటీవల జనవరి 3నుండి6 వరకు భువనేశ్వర్ లో జరిగిన నేషనల్ కళా ఉత్సవ్ కూచిపూడి నృత్య ప్రదర్శనలో కాజీపేట్ ఫాతిమానగర్ మోంట ఫోర్ట్ సిబిఎస్సీ పాఠశాల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పెండ్యాల లక్ష్మీ ప్రియ పాల్గొని ప్రథమ బహుమతి సాధించింది. ఆదివారం విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ పొలిశెట్టి అంథోని శాలువాతో సత్కరించారు. లక్ష్మీ ప్రియ గురువు సుధీర్‌కుమార్‌ను అభినందించారు.

మంజులారెడ్డికి పలువురి సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం సూరారం లిటిల్ స్కూల్ కరెస్పాండెంట్ మంజుల రెడ్డి-2009 లో ఉపాధ్యాయురాలుగా జీవితాన్ని ప్రారంభించి 2012 లిటిల్ చాలెంజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను. మహదేవపూర్ లో 2021రైజింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభించింది. నాటి నుంచి అనేక సాంఘీక సేవా కార్యక్రమాలు, సంప్రదాయ పండుగలు జరిపి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 8న కరీంనగర్ ఫిలిం భవన్ లో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే జాతీయ సేవ పురస్కార్ అవార్డ్ -2023 అవార్డు అందజేశారు. కాగా ఆదివారం ఆమెను పలువురు అభినందించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరన

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో ఆదివారం చర్చిలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాస్టర్లు జోసఫ్ ప్రకాష్ సురేష్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలోక్రైస్తవ మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్ మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గజ్జి మల్లికార్జున్ ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. బీ ర్ఎస్ నాయకులు తరలివచ్చి మల్లికార్జున్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమం నాటి నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పడే వరకు పాదరక్షలు ధరించకుండా భీష్మ ప్రతిజ్ఞ చేశాడు. రాష్ట్రం ఏర్పడి కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత ముఖ్యమంత్రి స్వయంగా పాదరక్షలను మల్లికార్జున్‌కు కొనిచ్చారు. అంతటి ప్రజ్ఞాశీలి మల్లికార్జున్ మృతి పార్టీకి గ్రామానికి తీరని లోటని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

జెఎల్‌హెచ్‌ఎం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో ఆదివారం యేసు ప్రేమించుచున్నాడు ప్రార్ధన మందిరం లో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ క్యాలెండర్ ను పాస్టర్స్ జోషఫ్, ప్రకాష్, సురేష్ గార్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ల మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రతి ఒక్క కుటుంబం సుభిక్షంగా ఉండాలని అనానరు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిన ములుగు జర్నలిస్టులు

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్-143, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో జరుగుతున్న 10వ ప్లీనరి, ద్వితీయ, మహాసభలకు ములుగు జిల్లా నుండి జర్నలిస్టులు ఆదివారం తరలి వెళ్లారు. పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరుగుతున్న 10, ప్లీనరీ, ద్వితీయ మహాసభల సందర్భంగా ములుగు జిల్లా నుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కొట్టె రాజిరెడ్డి, చుంచు రవి గాదం దేవేందర్, రామిడి కష్ణారెడ్డి, గుగ్గిళ్ళ సజన్,కుడుతాల రమేష్, జూపాక కష్ణ, పోలబోయినగోపాల్, గునిగంటి హరీష్, ఆకుల రామకష్ణ, గంద్రకోట విష్ణు కుమార్, సుంకరి సంపత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : హైదరాబాద్‌లో జరుగుతున్న జర్నలిస్టుల మహాసభలకు ఆదివారం మహాదేవపూర్, పలిమెల మండలం నుండి తరలివెళ్లారు. మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే లచ్చయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి జమీల్, అధ్యక్షులుశ్రీనివాస్ ఉపాధ్యక్షులు సురేష్రాన్, మీడియా అధ్యక్షులురమేష్ జిల్లా నాయకులు, జర్నలిస్టులు రాజబాబు, షఫీ, సాంబయ్య,రాజు,సాకేత్ దుర్గయ్య, రాము చందు, మధు, తదితరులు తరలివెళ్లారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పెట్రోల్ పోసి నిప్పంటించగ ఎంజీఎంలో చికిత్స పొందుతూ వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని నర్సింగపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం నర్సింగపురం గ్రామానికి చెందిన మేరుగు మహేందర్(45) గత కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరుచు గొడవలు జరుగుతుండేవి. గొడవలను దష్టిలో పెట్టుకొని మతుని కొడుకు నరేందర్ ఈ నెల 6 న రాత్రి కిరాణం షాపు దగ్గర నిలుచని ఉన్న తండ్రి పై తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను క్షణికావేశంలో పోసి నిప్పంటించాడు.స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఎంజిఎం కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మహేందర్ మతి చెందాడు.స్థానిక మహిళా ఇంగ్లీ శోభ పిర్యాదు మేరకు చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్ నిందితుడు నరేందర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.